
A DYNAMIC FILM WEEKLY

# చిత్రాంజలి

శుక్రవారం • 11 ఏప్రిల్ 2025

వెల: రూ.40/-




SURIYA
RETRO
A SANTHOSH NARAYANAN MUSICAL
A KARTHIK SUBBARAJ PADAM
LOVE-LAUGHTER-WAR
IN CINEMAS
01 MAY 2025
CO PRODUCED BY RAJSEKAR KARPOORASUNDARAPANDIAN - KAARTHEKEYEN S
PRODUCED BY JYOTIKA - SURIYA
STONE BENCH FILMS
2D ENTERTAINMENT

A DYNAMIC FILM WEEKLY
చిత్రాంజలి
సంపుటి: 25 - సంచిక: 16
11 ఏప్రిల్ 2025
20 పేజీలు వెల: రూ.40/-

ఎడిటర్ & పబ్లిషర్
ఏదుల జయప్రకాష్

డిజైనర్
వాసు N.S. పంట

కార్యాలయం:
చిత్రాంజలి
# 3, ఫిలింనగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ కాంప్లెక్స్, ఫిలింనగర్,
హైదరాబాద్- 500 096.
ఫోన్: 90596 48415

E-mail:
chitranjali2@gmail.com

విజయ్ సేతుపతి, పూరి జగన్నాథ్, పాన్ ఇండియా ప్రాజెక్ట్

## షూటింగ్ జూన్‌లో ప్రారంభం




డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి హైలీ యాంటిసిపేటెడ్ మూవీ మునుపెన్నడూ చూడని అద్భుతమైన అనుభూతిని అందించబోతోంది. యూనిక్ స్టోరీ, గ్రిప్పింగ్ కథనంతో పూరి జగన్నాథ్ తనదైన శైలిలో తెరకెక్కించనున్న ఈ చిత్రం, విజయ్ సేతుపతి చరిస్మాటిక్ ప్రజెన్స్ సరికొత్త అనుభూతిని అందించనుంది. పూరి జగన్నాథ్, చార్మి కౌర్ పూరి కనెక్ట్స్ బ్యానర్‌లో ఈ అత్యంత ప్రతిష్టాత్మకమైన చిత్రాన్ని ఘనంగా నిర్మించనున్నారు. ఈరోజు, తెలుగువారి ప్రత్యేకమైన ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని అఫీషియల్ ఎనౌన్స్ మెంట్ చేశారు.

ఈ సినిమా కోసం పూరి జగన్నాథ్ పవర్ ఫుల్ కథ ని రాశారు. ఇందులో విజయ్ సేతుపతి నెవర్ బిఫోర్ క్యారెక్టర్ కనిపించబోతున్నారు. విజయ్ సేతుపతి అవుట్ స్టాండింగ్ పెర్ఫార్మెన్స్, డిఫరెంట్ అవతార్ లో చూడబోతున్నారు ఆడియన్స్. ఈ మూవీ అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో విజయ్ సేతుపతి, పూరి జగన్నాథ్, చార్మి కౌర్ త్రయం ఆనందం, ఉత్సాహం సినిమా పట్ల వారి ఎక్సయిట్మెంట్ ని ప్రజెంట్ చేస్తోంది. ఈ చిత్ర రెగ్యులర్ షూటింగ్ జూన్‌లో ప్రారంభమవుతుంది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ పాన్-ఇండియా చిత్రాన్ని రిలీజ్ చేయనున్నారు.

## ఆంధ్ర శాసనమండలిలో చేరిన

# నాగేంద్రబాబు

### తమ్మునికి అభినందనలు తెలిపిన చిరంజీవి దంపతులు



తన సోదరుడు నాగేంద్రబాబు ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేయడంతో నటుడు చిరంజీవి ఆనందంలో మునిగిపోయారు. తన భార్య సురేఖతో కలిసి వేడుకల చిత్రాలను ఆయన పంచుకున్నారు. సోదరుడు నాగేంద్రబాబు ఎమ్మెల్సీ ప్రమాణ స్వీకారోత్సవాన్ని చిరంజీవి ఘనంగా నిర్వహించారు. కుటుంబ వేడుకలను చూపించే ఫోటోలను అతను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నాడు.

**నాగేంద్రబాబు ఎమ్మెల్యే కోటా కింద ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.**

ఆంధ్రప్రదేశ్ శాసన మండలి (MLC) సభ్యుడిగా తన సోదరుడు నాగేంద్ర బాబు ప్రమాణ స్వీకారోత్సవాన్ని టాలీవుడ్ నటుడు చిరంజీవి జరుపుకున్నారు. బుధవారం, ఆయన తన భార్య సురేఖతో ఉన్న చిత్రాలను పంచుకున్నారు, తన సోదరుడికి అభినందనలు మరియు ఆశీర్వాదాలు తెలిపారు. ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఫోటోలలో, చిరంజీవి, సురేఖ, నాగేంద్ర బాబు కలిసి పోజులివ్వడం చూడవచ్చు. పెద్ద దండతో అలంకరించబడిన బాబు, తన రాజకీయ మైలురాయిని జరుపుకుంటున్నప్పుడు అందరూ నవ్వుతూ ఉన్నారు.

## గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, జాన్వీ కపూర్, బుచ్చి బాబు సానా పాన్ ఇండియా ఫిల్మ్

# పెద్ది ఏప్రిల్ 6న శ్రీరామ నవమికి ఫస్ట్ షాట్ రిలీజ్



**గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హైలీ యాంటిసిపేటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది'. జాతీయ అవార్డు గ్రహీత, ఉప్పెన ఫేమ్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. రామ్ చరణ్ పుట్టినరోజున విడుదల చేసిన టైటిల్, రెండు అద్భుతమైన ఫస్ట్ లుక్ పోస్టర్లు గొప్ప ఇంపాక్ట్ ని క్రియేట్ చేశాయి. పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో, విజనరీ వెంకట సతీష్ కిలారు తన ప్రతిష్టాత్మక బ్యానర్ వృద్ధి సినిమాస్ పై గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు.**

ఉగాది సందర్భంగా, మేకర్స్ బిగ్ అప్‌డేట్‌తో చ్చారు. ఈ చిత్రం యొక్క మొదటి షాట్‌ను శ్రీరామ నవమికి ఏప్రిల్ 6న విడుదల చేయనున్నారు. రామ్ చరణ్ జనసమూహం మధ్య గాలిలోకి దూకుతూ కనిపించిన అనౌన్మెంట్ పోస్టర్ ఇంటెన్స్ మూమెంట్‌ని ప్రజెంట్ చేస్తోంది. ఫస్ట్ షాట్ థ్రిల్లింగ్ ఎక్స్ పీరియన్స్‌ని అందిస్తుందని హామీ ఇస్తోంది. రామ్‌చరణ్ 'పెద్ది' కోసం కంప్లీట్‌గా ట్రాన్స్ ఫర్మేషన్ అయ్యారు. రగ్గడ్, రస్టిక్ పవర్ ఫుల్ పాత్రలో కనిపించబోతున్నారు. ఈ చిత్రంలో జాన్వి కపూర్, కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

ఈ చిత్రానికి అవార్డ్ విన్నింగ్ టాప్ టెక్నికల్ టీం పనిచేస్తోంది. ఆస్కార్ అవార్డు గ్రహీత ఎఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ప్రఖ్యాత సినిమాటోగ్రాఫర్ ఆర్.రత్నవేలు ఐఎస్‌సి డీవోపిగా వర్క్ చేస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యత లు నిర్వర్తించారు. ప్రొడక్షన్ డిజైనర్‌గా అవినాష్ కొల్లా పని చేస్తున్నారు.

**తారాగణం:** రామ్ చరణ్, జాన్వీ కపూర్, శివ రాజ్ కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ

**సాంకేతిక సిబ్బంది:** **రచన, దర్శకత్వం:** బుచ్చిబాబు సానా, **సమర్పణ:** మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, **బ్యానర్:** వృద్ధి సినిమాస్, **నిర్మాత:** వెంకట సతీష్ కిలారు, **సంగీతం:** ఏఆర్ రెహమాన్, **DOP**: ఆర్ రత్నవేలు, **ప్రొడక్షన్ డిజైన్:** అవినాష్ కొల్లా, **ఎడిటర్:** నవీన్ నూలి, **ప్రొడక్షన్ డిజైన్:** అవినాష్ కొల్లా, **ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్:** వి.వై.ప్రవీణ్ కుమార్

నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా శ్రీదేవి మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించిన క్లాసిక్ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'ఆదిత్య 369' మళ్లీ వెండితెరపై సందడి చేయడానికి సిద్ధంగా ఉంది. ఈ సినిమా ఏప్రిల్ 4వ తేదీన రీ-రిలీజ్ అవుతోంది. భారతదేశ సినిమా చరిత్రలోనే టైమ్ ట్రావెల్ అనే పాయింట్ మీద రూపొందిన మొట్టమొదటి సినిమా 'ఆదిత్య 369'. ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం సమర్పణలో, సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో ఈ సినిమా రూపొందింది. నందమూరి బాలకృష్ణ ఈ సినిమాలో కృష్ణకుమార్ అనే యువకుడిగా, శ్రీకృష్ణదేవ రాయలుగా అద్భుతమైన నటన ప్రదర్శించారు. 1991లో విడుదలై సంచలన విజయాన్ని సాధించిన ఈ సినిమాను, 34 సంవత్సరాల తర్వాత 4%ఖ% డిజిటలైజేషన్, 5.1 సౌండ్‌తో మరింత అధునాతనంగా మళ్ళీ ప్రేక్షకులకు అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుక తెలుగువారి పర్వదినం ఉగాది నాడు హైదరాబాద్‌లో అత్యంత వైభవంగా జరిగింది.

# 'ఆదిత్య 369' సినిమాలో నటించడం నా అదృష్టం

## రీ-రిలీజ్‌కి ప్రీ రిలీజ్ వేడుకలో నందమూరి బాలకృష్ణ



కార్యక్రమం ప్రారంభంలో 'గౌతమీ పుత్ర శాతకర్ణి' సినిమాకి సంబంధించిన ఒక సన్నివేశాన్ని ఎ.వి.గా ప్రదర్శించారు. 'గౌతమీ పుత్ర శాతకర్ణి' సినిమాలో ఉగాది పర్వదినం గురించి చెప్పిన డైలాగ్‌ని ప్రదర్శించినప్పుడు అభిమానులు 'జై బాలయ్య' అని నినాదాలు చేశారు.

**దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు చెన్నై నుంచి డిజిటల్ మాధ్యమం ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగీతం శ్రీనివాసరావు మాట్లాడుతూ,** 'ఈ సినిమాలో బాలకృష్ణ పోషించిన శ్రీకృష్ణ దేవరాయలు పాత్ర బాగా హైలైట్ అయింది. అప్పటికే ఎన్టీ రామారావుగారు శ్రీకృష ్ణదేవరాయల పాత్ర వేశారు. శ్రీకృష్ణదేవరాయల పాత్ర నాకు చాలా ఇష్టం. ఇక ఆ పాత్ర ఎవరు వేయాలని ఆలోచిస్తున్నప్పుడు.. ఒకే ఒక వ్యక్తి మదిలో వచ్చారు. నాడు రామారావుగారు వేసిన శ్రీకృష్ణదేవరాయల పాత్రలో నేడు అంతే అద్భుతంగా రాణించాలంటే బాలకృష్ణకు మాత్రమే సాధ్యమవుతుందని నేను నిర్ణయించుకున్నాను. ఆ తర్వాత ఆయన్ను సంప్రదించడం, కథ చెప్పడం.. బాలకృష్ణ గారికి స్టోరీ బాగా నచ్చి సినిమా చేద్దామని వెంటనే ఒప్పుకోవడం చకచకా జరిగిపోయాయి. కృష్ణదేవరాయలు అనుకున్న తర్వాత బాలకృష్ణ మినహా అప్పుడు ఎవరూ లేరు.. ఇప్పుడూ ఎవరూ లేరు. ఆయన ఎవర్‌గ్రీన్. ఈ సినిమా క్రెడిట్‌లో సింహభాగం శివలెంక కృష్ణప్రసాద్‌కి దక్కుతుంది. ఇన్నేళ్ళ తర్వాత ఈ సినిమా అత్యాధునికంగా విడుదల కావడం సంతోషం కలిగిస్తోంది" అన్నారు.

'ఆదిత్య 369' మూవీ రీ-రిలీజ్‌కి సంబంధించిన ట్రైలర్ని దర్శకులు బాబీ, అనిల్ రావిపూడి విడుదల చేశారు.

**ఈ సందర్భంగా దర్శకుడు బాబీ మాట్లాడుతూ..** "ఈ సినిమా విడులైనప్పుడు నేను నాలుగో, ఐదో చదువుతున్నాను. గుంటూరులో చూశాను. ఈ సినిమాని రీ-రిలీజ్ చేస్తున్న కృష్ణప్రసాద్‌గారికి కృతజ్ఞతలు. ఈ తరం వారికి ఈ సినిమాని చూపించాలన్న ఆలోచన రావడం చాలా గొప్ప విషయం. నేను బాలకృష్ణ గారితో రూపొందించిన 'డాకూ మహరాజ్' సినిమా కేరెక్టర్‌కి ఇన్‌స్పిరేషన్ 'ఆదిత్య 369'. రీ రిలీజ్‌లో కూడా ఈసినిమా ఘన విజయం సాధిస్తుందన్న నమ్మకం వుంది" అన్నారు.

**దర్శకుడు అనిల్ రావిపూడి మాట్లాడుతూ..** "ఈ సినిమాని అద్దంకి శ్రీరామా థియేటర్‌లో చూశాను. అప్పుడు నాకు 9 సంవత్సరాలు. ఈ సినిమా వాల్ పోస్టర్‌చూసి, బాగా ఆకర్షితుడణ్ణి అయ్యాను. సినిమా చూస్తుంటే ఇక మరో ప్రపంచంలోకి వెళ్లిన అనుభూతి కలిగింది. ఆ క్లాసిక్ మూవీని ప్రింట్ నుంచి డిజిటల్‌కి తీసుకురావడం అద్భుతం. ఇలాంటి సినిమాలను సేవ్ చేయడం అవసరం. బాలకృష్ణగారు చెప్పినట్టు ఇది రీ-రిలీజ్ కాదు.. ప్రీ రిలీజ్.. అఖండ-2 ముందు ఇది ఈ సినిమా బ్లాక్ బస్టర్ అవుతుంది. ఆరోజుల్లో ఈ సినిమా చూసే అదృష్టం మా జనరేషన్‌కి కలిగింది. ఈ జనరేషన్‌కి కూడా ఆ అదృష్టాన్ని పేరెంట్స్ కలిగించాలి. పెద్దలు పిల్లకు ఈ సినిమా చూపించాలి. ఈ సినిమాలో ఎన్నో గొప్ప విషయాలు వున్నాయి. ఈ వీకెంట్ పిల్లందర్నీ థియేటర్లకి తీసుకెళ్ళి పిల్లకి చూపించండి. బాలకృష్ణగారిని, సినిమాని చూసి ఈ జనరేషన్ కూడా మెస్మరైజ్ అవుతారు. ఆ రోజుల్లో ఈ సినిమా చూడటమే ఒక అదృష్టమైతే, ఇప్పుడు ఈ సినిమా కార్యక్రమంలో పాల్గొనడం కూడా మరో అదృష్టం" అన్నారు.

**నటుడు బాబూమోహన్ మాట్లాడుతూ..** "బాలకృష్ణతో వుంటే షూటింగ్ చేసినట్టు వుండదు.. ఆడుకోవడానికి వెళ్ళినట్టు వుండేది. బాలకృష్ణ రెండు పాత్రలు వర్ణనాతీతం. నా దేవుడు ఎన్టీ రామారావు గారి అంశం. ఫైట్స్ షూటింగ్ అప్పుడు చూస్తే అద్భుతం. రెండు పాత్రలో కనులు మిరుమిట్లు గొలిపాయి. ఈ సినిమా తీసిన కృష్ణప్రసాద్ ధైర్యానికి మెచ్చుకోవాలి. దర్శకుడు సింగీతం సృష్టించిన సృష్టి ఈ సినిమా. ఈ సినిమా గురించి ఎంత చెప్పినా ఇంకా చెప్పాల్సినది మిగిలే వుంటుంది. తరతరాలుగా ఈ సినిమాని కొత్త సినిమాలాగా చూస్తారు" అన్నారు.

**శ్రీదేవి మూవీస్ అధినేత శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ..** "అప్పటికి నేను చిన్నోడు-పెద్దోడు సినిమా మాత్రమే చేశారు. ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం గారు మంచి సినిమా చేద్దువుగాని అని అంటూ వుండేవారు. కొద్దిరోజుల తర్వాతే ఆయన సింగీతం గారిని కలవమని చెప్పారు. సింగీతంగారు అద్భుతమైన కథ చెప్పారని అన్నారు. సింగీతంగారిని కలిశాను. ఆయన అరగంట సేపు కథను చెప్పారు. కొన్ని సినిమాలు చూడమన్నారు. చూశాను. నాకు థ్రిల్లింగా అనిపిస్తోంది. కానీ, కొంచెం అర్థమయ్యీ కాకుండా వుంది అన్నాను. అప్పుడు బాలసుబ్రహ్మణ్యం గారు. ఈ సినిమా తీయి. నిర్మాతగా కొన్ని దశాబ్దాలు మిగిలి పోతావు అన్నారు. నన్నునమ్ము అన్నారు. ఇది కేవలం నందమూరి బాలకృష్ణ చేస్తేనే ఈ సినిమా తీస్తాను అని సింగీతంగారు అన్నారు. దేవీవరప్రసాద్‌గారి సహకారంతో బాలకృష్ణ గారిని కలిశాం. అప్పుడు బాలకృష్ణగారు పూర్తి కమర్షియల్ సినిమాలు చేసే సమయం. బాలకృష్ణ గారిని కలిసి కథను చెప్పగానే, వెంటనే చాలా బాగుంది. నేను చేస్తున్నాను. అన్నారు. ఆ 30 సంవత్సరాల వయసులో బాలకృష్ణగారు ఇలాంటి క్లాస్ కథను ఒప్పుకోవడం చాలా గొప్ప విషయం. ఈ సినిమా నిర్మించడం నా పూర్వ జన్మ సుకృతం. ఆ సినిమా ప్రారంభించినప్పటి నుంచి అంతా పండగే. ఇండస్ట్రీ మొత్తం ఈ సినిమా గురించే చర్చ జరుగుతూ వుండేది. చాలామంది ప్రముఖులు సెట్స్‌కి అందరూ వచ్చి షూటింగ్ చూసేవారు. నేను ఎన్ని సినిమాలు తీసినా 'ఆదిత్య369' సినిమా ఇచ్చిన గౌరవం ఇప్పటికీ నన్ను నడిపిస్తోంది. ఈ సినిమాని నిర్మించడం నా అదృష్టం. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం గారు, దర్శకుడు సింగీతం శ్రీనివాస రావు, నందమూరి బాలకృష్ణగారి కి జీవితాంతం రుణపడి వుంటా ను. తపనతో పని చేశారు. ఇన్నేళ్ళ తర్వాత 'ఆదిత్య 369'ని మళ్ళీ విడుదల చేయడం నాకెంతో సంతోషాన్ని కలిగిస్తోంది" అన్నారు.



**కథానాయకుడు నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ..** "సినిమా సినిమాకి వేరియేషన్స్ కోసం ప్రయత్నిస్తున్న సమయం అది. చలన చిత్ర పరిశ్రమలో ఒక కమర్షియల్ ట్రెండ్ సెట్ చేసింది, విశ్వానికే నటన ఎలా వుంటుందో చూపించింది నా తండ్రి, నా గురువు, నా దైవం, కారణ జన్ముడైన నందమూరి తారక రామారావుగారు. ఆయన ఎన్నో వైవిధ్యమైన పాత్రలు చేశారు. గ్లామర్ పాత్రలు చేసే సమయంలోనే 'రాజు-పేద' సినిమాలో డీ గ్లామర్ పాత్ర చేశారు. ఆయన స్ఫూర్తితో నేను భైరవద్వీపంలో చాలా డీగ్లామర్ పాత్రని చేశాను. 'ఆదిత్య 369' సినిమాలో శ్రీకృష్ణ దేవరాయలు పాత్ర ధరించడానికి నాన్నగారే ఇన్‌స్పిరేషన్. కొత్త కాన్సెప్ట్‌తో సింగీతం గారు, కృష్ణప్రసాద్‌గారు, బాలసుబ్రహ్మణ్యంగారు నా దగ్గరకి వచ్చినప్పుడు వెంటనే ఒప్పుకున్నాను. మంచి సినిమా అవుతుందన్న నమ్మకంతో ప్రోత్సహించాను. ఈ సినిమాలో నేను ధరించిన రెండు పాత్రల్లో చాలా వేరియేషన్ కనిపిస్తుంది. ఆయా పాత్రల ఆత్మలోకి ప్రవేశించినప్పుడే అది కనిపిస్తుంది.

సింగీతం శ్రీనివాసరావు అంతకుముందు చేసిన సినిమాలు నేను చూశాను. ఆయన దర్శకత్వంలో, ఒక కొత్త కాన్సెప్ట్‌తో సినిమా చేయడం నాకు చాలా ఆనందాన్ని కలిగించింది. ఈ సినిమాని నేను రీ-రిలీజ్ అని భావించడం లేదు. కొత్త సినిమా అన్నట్టుగానే అనుకుంటున్నాను. అందుకే ఇది ప్రీరిలీజ్ ఫంక్షనే తప్ప, రీరిలీజ్ ఫంక్షన్ అని నేను అనుకోవడం లేదు. ఇప్పటి యూత్‌కి కూడా బాగా నచ్చే సినిమా అవుతుంది. ఈ ఏప్రిల్ 4న అద్భుతం జరగబోతోంది. ప్రేక్షకుల నుంచి బ్రహ్మాండమైన ఆదరణ ఈ సినిమాకి లభించబోతోంది. ప్రేక్షకులు పిల్లాపాపలతో వచ్చిన ఈ సినిమా చూస్తారు. ఈ సినిమాని అన్ని జనరేషన్లు చూస్తూనే వుంటారు. ఈ సినిమా గురించి భారతీయ సినిమా రంగం ఇప్పుడు మాట్లాడుకుంటుంది. ఈ సినిమాది ఒకే ఒక ప్రింట్ దొరికింది. ప్రసాద్ లాబ్స్ వాళ్ళు ఎనిమిది నెలలు నిద్రాహారాలు మాని కృషి చేసి సినిమాని రీస్టోర్ చేశారు. శ్రీకృష్ణ పాండవీయం, దానవీరశూరకర్ణ కోవకు చెందిన సినిమా 'ఆదిత్య 369'. ఈ జనరేషన్ ప్రేక్షకులు, రాబోయే జనరేషన్ పిల్లలు కూడా ఈ సినిమాని చూస్తారు. శివలెంక కృష్ణప్రసాద్ గారు ఈ సినిమాని ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి తీశారు. నాతో ఇలాంటి సినిమా చేసిన శివలెంక కృష్ణప్రసాద్, సింగీతం గార్లకు కృతజ్ఞుణ్ణి. ఈ సినిమా వెనుక వున్న మూలస్తంభం ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం గారికి నేను జీవితాంతం రుణపడి వుంటాను. ఇళయరాజా సంగీతం, పీసీ శ్రీరాం, వీఎస్ఆర్ స్వామి, కబీర్‌లాల్ కెమెరామన్ పనితనం, నటీనటులు, సాంకేతిక నిపుణుల ప్రతిభ ఈ సినిమాని ఉన్నత స్థానంలో నిలబెట్టింది. ఈ సినిమా సీక్వెల్ కూడా త్వరలో మొదలవబోతోంది. అందరికీ విశ్వావసు నామ ఉగాది శుభాకాంక్షలు" అన్నారు.

## అందరూ తెలుగువారు నటించిన పరిపూర్ణమైన తెలుగు సినిమా

# సారంగపాణి జాతకం

- దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ




**ప్రియదర్శి, రూప కొడువాయూర్ జంటగా మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో శ్రీదేవి మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించిన 'సారంగపాణి జాతకం' సినిమా ఏప్రిల్ 18న విడుదలవుతోంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుక హైదరాబాద్‌లో జరిగింది.**

**ఈ సందర్భంగా ప్రముఖ నటుడు అశోక్‌కుమార్ మాట్లాడుతూ..** "సారంగపాణి సినిమా ఒక అద్భుతం. పూర్తి వినోదాత్మక సినిమా. ప్రేక్షకులు మిస్ కాకూడని సినిమా. టీమ్ మొత్తం పాజిటివ్ వైబ్స్.లో వున్నారు. ఆ పాజిటివ్ వైబ్స్.ని కొనసాగించే విధంగా ఈ సినిమా వుంటుంది" అన్నారు. **నటుడు, దర్శకుడు శ్రీనివాస్ అవసరాల మాట్లాడుతూ..** "ఈ సినిమాలో నటించడం ఆనందాన్ని కలిగిస్తోంది. ఇంద్రగంటి మోహనకృష్ణ సినిమాల్లో నటించడం ఎప్పుడూ నాకు స్పెషల్‌గానే వుంటుంది. చిన్న రోల్‌తో సినీ జీవితాన్నిప్రారంభించి, నటుడిగా ఒక్కో మెట్టుగా ఎదుగుతున్న ప్రియదర్శి ఈ సినిమా ద్వారా మరో విజయాన్ని, అభినందనలు అందుకుంటారు. వివేక్ అద్భుతమైన సంగీతాన్ని అందించారు.

**నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ..** "నా సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభమైంది ఇంద్రగంటి మోహనకృష్ణ మూవీ నాని జెంటిల్‌మన్, దాని తర్వాత చక్కని ప్రేమకథతో, సుధీర్‌బాబుతో సమ్మోహనం. ఈ రెండూ కూడా మంచి పేరు, సక్సెస్ తెచ్చాయి. ఇప్పుడు ఆ విజయాలను 'సారంగపాణి జాతకం' కొనసాగిస్తుంది. జంధ్యాల గారితో 'చిన్నోడు-పెద్దోడు' సినిమా రాయించుకున్నాను.. 'ఆదిత్య 369' సినిమా రాయించుకున్నాను. జంధ్యాల గారితో ఒక కామెడీ సినిమా తీయాలని అనుకున్నాను. కానీ కుదరలేదు. మంచి కామెడీ సినిమా తీయాలన్న కోరిక 'సారంగపాణి జాతకం'తో తీరింది. ఈ సినిమాని రెండు నెలల ముందే విడుదల చేయాలని అనుకున్నప్పటికీ, హడ్రీగా విడుదల చేయడం, పుష్ప-2 స్వింగ్‌లో విడుదల చేయడం మంచిది కాదు... ఇది సమ్మర్‌లో కుటుంబ సమేతంగా చూడాల్సిన సినిమా అనే ఉద్దేశంతో ఏప్రిల్ 18 విడుదల చేస్తున్నాను. ఫ్యామిలీ మొత్తం సినిమా చూడాలంటే సమ్మరే కరెక్టని భావించాను. ఇది జాతకాల మీద తీసిన సినిమా. నేను భగవంతుణ్ణి, జాతకాలని నమ్ముతాను. ఎందుకు నమ్ముతానంటే, ఒక బ్యాడ్ పీరియడ్ ఉన్నప్పుడు ఇన్నాళ్ళు నాకు బ్యాడ్ పీరియడ్ తప్పదు అని కొంతమంది చెప్పారు. నా పరిస్థితి ఏమిటని అడిగితే, 2015 నుంచి నీ జీవితం అద్భుతంగా వుంటుందని చెప్పారు. అందుకే ఒక 'జంటిల్‌మన్' వచ్చింది. ఒక 'సమ్మోహనం' వచ్చింది. ఒక 'యశోద' వచ్చింది.. యశోద ఒక కాంట్రవర్షియల్ పాయింట్‌తో తీసింది. చాలామంది వద్దు నిరుత్సాహపరిచారు. అయినా సమంతతో విజయం అందుకున్నాను. 'సారంగపాణి జాతకం' కథ విన్న తర్వాత 'అద్భుతం.. మనం హిట్ కొడుతున్నాం' అన్నాను. నమ్మకంతో ఈ సినిమాని నిర్మించాను. సినిమా విడుదల రెండు నెలలు ఆగింది. ఎందుకు ఆగింది... అది ఈశ్వరేచ్ఛ.. ఏప్రిల్ 18 తర్వాత నేను అందరి చేత అభినందనలు అందుకుంటానన్న నమ్మకం నాకు వుంది. దాదాపు 40 సంవత్సరాలుగా పరిశ్రమలో వున్న నాకు వున్న నమ్మకం ఇది. నాకు పేరుతోపాటు డబ్బు కూడా వస్తుంది. కేవలం జాతకాలను మాత్రమే నమ్మకూడదు.. మనం చేయాల్సింది మనం చేయాలి అని చెప్పే సినిమా ఇది. ఇలాంటి సినిమా చేసినందుకు నేను చాలా గర్వపడుతున్నాను.

**దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ మాట్లాడుతూ..** "శివలెంక కృష్ణప్రసాద్ కాంబినేషన్లో ఇది నాకు మూడో సినిమా. ఆయన నన్ను నమ్ముతారు. ఆ నమ్మకం ఇద్దరిమధ్య కొనసాగుతోంది. 'సారంగపాణి జాతకం' సకుటుంబ సపరివార సమేతంగా మాత్రమే కాకుండా పరకుటుంబ సమేతంగా కూడా చూదదగ్గ చక్కని హాస్యభరిత సినిమా. ప్రియదర్శితో కలిసి పనిచేయడం చాలా సంతోషాన్ని కలిగిస్తోంది. ఆయన మంచి కథలను ఎంపిక చేసుకుని సినిమాలు చేస్తున్నారు. తాజాగా ఆయన సినిమా 'కోర్ట్' చక్కని విజయం సాధించింది. మాకు ఎప్పటి నుంచో పరిచయం వుంది. ఈ సినిమాతో మా ఇద్దరి కాంబినేషన్ కుదిరింది. ప్రియదర్శి తప్ప ఈ సినిమా ఆయనకు టైలర్‌మేడ్‌లా వుంటుంది. తెలుగమ్మాయి రూప కొడువాయూర్ చాలా బాగా చక్కగా నటించింది. ఈ సినిమాలో నాన్ తెలుగు యాక్టర్లు ఎవరూ లేరు. అందరూ తెలుగువారు నటించిన పరిపూర్ణమైన తెలుగు సినిమా ఇది. అందరూ ఎవరి డబ్బింగ్ వాళ్ళే చెప్పుకున్నారు. అశోక్‌కుమార్, శ్రీనివాస్ అవసరాల, రీల్స్ చేసే సమీరా భరద్వాజ్, ప్రదీప్.. ఇలాంటి ప్రతిభావంతులైన నటులు నటించారు. సమ్మర్లో విడుదల చేయడం అనేది కృష్ణప్రసాద్ గారు తీసుకున్న సరైన నిర్ణయం. అన్ని వయసుల వారికి వినోదాన్ని అందించే ఆరోగ్యకరమైన హాస్యభరిత సినిమా ఇది. ఈ సినిమా చూసేటప్పుడు తల్లిదండ్రులు తమ పిల్లల కళ్ళకు, చెవులకు చేతులు అడ్డు పెట్టాల్సిన అవసరం లేదు" అన్నారు.

**కథానాయిక రూప కొడువాయూర్ మాట్లాడుతూ..** "నాకు జాతకాల మీద నమ్మకం వుండేది కాదు. నేను గతంలో ఒక ఇంటర్వ్యూ ఇచ్చినప్పుడు, నా ఫేవరెట్ డైరెక్టర్ మోహనకృష్ణ ఇంద్రగంటి అని చెప్పాను. ఊహించని విధంగా ఆయన సినిమాలో నటించే ఆఫర్ రావడం నాకు చాలా సంతోషాన్ని కలిగించింది. ఈ సినిమాలో ఒక మంచి పాత్ర ధరించే అవకాశం లభించింది. ఒక చక్కని అవగాహన వున్న నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ గారు. ఆయన సినిమాలో నటించే అవకాశం రావడం చాలా సంతోషకరం. ఈ సినిమా ఘన విజయం సాధిస్తుందన్న నమ్మకం వుంది" అన్నారు.



**కథానాయకుడు ప్రియదర్శి మాట్లాడుతూ..** "నేను ప్రామిస్ చేసి చెబుతున్నాను. ఇది ఒక గ్రేట్ మూవీ. అందరినీ నవ్వించే సినిమా. ఏప్రిల్ 18 నుంచి తెలుగు ప్రేక్షకులకు సంపూర్ణ వినోదం అందబోతోంది. ఈ మూవీ టీమ్ బ్రిలియంట్ టీమ్.. ఇది నా డ్రీమ్ టీమ్.. ఇంద్రగంటి దర్శకత్వంలో నటించాలన్న నా కల 'సారంగపాణి జాతకం' సినిమాతో తీరింది. ఫేవరెట్ టీచర్ దగ్గర చదువుకోవడం లాంటిది ఆయనతో పనిచేయడం. నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ గారికి ధన్యవాదాలు. ఆయనా ఒక పాజిటివ్ ఫోర్స్. మా యూనిట్ అందరి జాతకాలు చాలా బాగున్నాయి. మేం చక్కని విజయాన్ని అందుకోబోతున్నాం" అన్నారు.



## నేచురల్ స్టార్ నాని HIT: ది 3rd కేస్' నుంచి పవర్ ఫుల్ బ్రాండ్ న్యూ పోస్టర్ రిలీజ


**నేచురల్ స్టార్ నాని హైలీ యాంటిసిపేటెడ్ క్రైమ్ థ్రిల్లర్ HIT: 3rd కేస్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. విజనరీ డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వంలో HIT సిరీస్‌లో మూడవ భాగంగా రాబోతున్న ఈ చిత్రం ఇప్పటికే గ్లింప్స్, టీజర్, ఫస్ట్ సింగిల్ ప్రేమ వెల్లువ కు అద్భుతమైన స్పందనతో భారీ అంచనాలను నెలకొల్పింది. వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై ప్రశాంతి తిపిర్నేని, నాని యునానిమస్ ప్రొడక్షన్స్ ప్రొడక్షన్స్‌తో కలిసి నిర్మిస్తున్నారు.**

ప్రస్తుతం శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్న HIT: ది 3rd కేస్' మే 1, 2025న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ 30 డేస్ కౌంట్ డౌన్ పోస్టర్ రిలీజ్ చేశారు. నాని ఇంటెన్స్ లుక్‌లో సిగరెట్ కాలుస్తూ గన్ గురి పెట్టిన ఈ పోస్టర్ అదిరిపోయింది. ప్రస్తుతం పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో నాని ఫెరోషియస్ క్యారెక్టర్‌లో కనిపించబోతున్నారు. రీసెంట్‌గా రిలీజైన టీజర్ బోల్డ్ స్టోరీ టెల్లింగ్, నాని ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్‌తో బజ్‌ను క్రియేట్ చేసింది. క్రైమ్ థ్రిల్లర్ జోనర్‌ని ఈ మూవీ రిడిఫైన్ చేసి ఆడియన్స్‌కు నెవర్ బిఫోర్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది.

ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తోంది. టాప్ టెక్నిషియన్స్ ఈ సినిమాకి పని చేస్తున్నారు. సాను జాన్ వర్గీస్ సినిమాటోగ్రఫర్‌గా పని చేస్తున్నారు. మిక్కీ జె మేయర్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రానికి కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటింగ్, శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైన్ చేశారు.

# ఓదెల 2లో నా క్యారెక్టర్ చాలా ఇంపాక్ట్ ఫుల్‌గా ఉంటుంది

## – హీరోయిన్ హెబ్బా పటేల్




**తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'ఓదెల 2'లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్ లో అలరించడానికి సిద్ధంగా వున్నారు. సూపర్ నాచురల్ థ్రిల్లర్ 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్ ఇది. సంపత్ నంది సూపర్ విజన్ లో అశోక్ తేజ దర్శకత్వంలో, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్‌పై డి మధు నిర్మించిన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. తమన్నా నాగ సాధువుగా, మిస్టరీ ఎనర్జీతో కూడిన పాత్రలో కనిపించనున్నారు. హెబ్బా పటేల్, వశిష్ట ఎన్ సింహ ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా టీజర్ అంచనాలని నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్ళింది. ఈ వేసవిలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ లలో ఒకటిగా ఏప్రిల్ 17న ఓదెల2 థియేటర్స్ లో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ హెబ్బా పటేల్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.**

**ఓదెల రైల్వే స్టేషన్ సినిమా చేసినప్పుడు దీనికి సీక్వెల్ ఉంటుందని అనుకున్నారా?**

ఓదెల రైల్వే స్టేషన్ లాక్ డౌన్ టైం లో చేసిన సినిమా. కరోనా కారణంగా షూటింగులన్నీ ఆగిపోయాయి. మళ్లీ ఎప్పుడు మొదలవుతాయో కూడా తెలియని సమయంలో సంపత్ నంది గారు అండ్ టీం ధైర్యంగా ముందుకు వచ్చి ఓదెల చేయడం జరిగింది. నిజానికి ఆ సమయంలో దీనికి సీక్వెల్ అవుతుందని నేను అనుకోలేదు. సినిమా చాలా మంచి విజయాన్ని అందుకుంది. మేము ఊహించిన దాని కంటే గొప్ప విజయం దక్కింది. సినిమా చూసిన ప్రేక్షకులంతా చాలా బావుందని మెచ్చుకున్నారు. అయితే అప్పుడు కూడా ఈ సినిమాకి సీక్వెల్ ఈ స్థాయిలో ఉంటుందని, ఇంత గ్రాండ్ స్కేల్లో సీక్వెల్ వస్తుందని నేను ఊహించలేదు. కరోనా సమయంలో ఒక చిన్న ప్రయత్నంగా మొదలుపెట్టిన ఓదెల ఘనవిజయాన్ని అందుకొని, ఇప్పుడు ఇంత గ్రాండ్ స్కేల్లో సీక్వెల్ ఓదెల 2ని ప్రేక్షకులకు ముందు తీసుకురావడం చాలా ఆనందంగా ఉంది.

**ఓదెల 1 కి ఓదెల 2 కి డిఫరెన్స్ ఏంటి?**

ఓదెల1 అవుట్ అండ్ అవుట్ మర్డర్ మిస్టరీ. ఓదెల 2 సూపర్ నేచురల్ థ్రిల్లర్. ఓదెల కంటే ఓదెల2 మచ్ బిగ్గర్. చాలా అద్భుతమైనటువంటి ఎలిమెంట్స్ ఉంటాయి. ఆడియన్స్ కి గ్రేట్ థియేట్రికల్ ఎక్స్పీరియన్స్ ఉంటుంది.



**తమన్నా గారితో మీ కాంబినేషన్ సీన్స్ ఎలా ఉంటాయి?**

ఇందులో తమన్నా గారితో నాకు కాంబినేషన్ సీన్స్ ఉన్నాయి. తను నా సిస్టర్ క్యారెక్టర్ లో కనిపిస్తారు. అయితే సినిమాలో ఎక్కువ శాతం నేను జైల్ ఎపిసోడ్స్ లో కనిపిస్తాను. ఫస్ట్ పార్ట్ లో నా క్యారెక్టర్ ఎంత ఇంపాక్ట్ చూపించిందో ఈ సెకండ్ పార్ట్ లో కూడా అంత ఇంపాక్ట్ క్రియేట్ చేస్తుంది. కుమారి 21ఎఫ్ సినిమా నాకు ఒక ఫేమ్ తీసుకొచ్చింది. ఓదెల సినిమా యాక్టర్ గా నాకు ఒక క్రెడిబిలిటీ ఇచ్చింది. నేను అన్ని రకాల పాత్రలు చేయగలనని నమ్మకాన్ని కల్పించింది. ఒక నటిగా ఓదెల నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను.

**సంపత్ నంది గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?**

సంపత్ గారు విజనరీ ఫిలిం మేకర్. ఆయన ఫస్ట్ ఓదెల కథలో నా క్యారెక్టర్ చెప్పినప్పుడు నాకే షాకింగ్ అనిపించింది. అంత పర్ఫార్మెన్స్ బేస్డ్ క్యారెక్టర్ నేను చేయగలనా? అనిపించింది. అయితే సంపత్‌గారు ప్రయత్నించమని చెప్పారు. ఆయన నాపై అలాంటి నమ్మకాన్ని ఉంచడం చాలా ఆనందంగా అనిపించింది. ఆయన నమ్మకం నాకు మరింత కాన్ఫిడెన్స్ ఇచ్చింది. సంపత్‌గారు చాలా నైస్, కైండ్ పర్సన్. ఆయనతో వర్క్ చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది.

**తమన్నా నుంచి ఎలాంటి విషయాలు నేర్చుకున్నారు?**

తమన్నా గారు ప్రతి క్యారెక్టర్ ని చాలా సీరియస్ గా తీసుకుంటారు. ఒక క్యారెక్టర్ కోసం ఆమె ప్రిపేర్ అయ్యే విధానం నాకు చాలా నచ్చింది. ఓదెల2 కోసం చాలా అద్భుతంగా ప్రిపేర్ అయ్యారు. నిజానికి ఓదెల సినిమా చేస్తున్నప్పుడు నా క్యారెక్టర్ గురించి నేను ముందుగా ఏం ప్రిపేర్ కాలేదు. తమన్నా గారిలా హోంవర్క్ నేనెప్పుడూ చేయలేదు. ఫ్యూచర్లో అలాంటి హోంవర్క్ చేయాలని నేర్చుకున్నాను.

**అశోక్ తేజ గారి డైరెక్షన్ గురించి?**

ఓదెల సినిమా నుంచి ఆయనతో కలిసి పని చేశాను. ఆయన చాలా క్లారిటీతో ఉంటారు. సంపత్ నంది గారు, అశోక్ తేజ గారు మంచి టీం వర్క్ తో పని చేస్తారు. అశోక్ తేజ గారితో వర్క్ చేయడం చాలా మంచి ఎక్స్పీరియన్స్.

**నిర్మాత మధు గారి గురించి?**

మధుగారు ప్రాజెక్ట్‌ని నెక్స్ట్ లెవెల్‌కి తీసుకెళ్లారు. ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా సినిమాని చాలా గ్రాండ్ స్కేల్‌లో నిర్మించారు. ఈ సినిమా చాలా పెద్ద విజయాన్ని సాధించి ఆయనకి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరుకుంటున్నాను. ఈ సినిమా ముహూర్తాన్ని కాశీలో చేయడం జరిగింది. అలాగే టీజర్‌ని కుంభమేళాలో లాంచ్ చేసాం. మాకు ఆ డివైన్ పవర్ కూడా సపోర్ట్ చేస్తుందని భావిస్తున్నాం.

**అజినీష్ లోక్ నాథ్ మ్యూజిక్ గురించి?**

అజినీస్ మ్యూజిక్ ఈ సినిమాకి బిగ్ ఎసెట్. ఆయన మ్యూజిక్ తో సినిమాని మరో లెవెల్ కి తీసుకెళ్లారు. బ్యాగ్రౌండ్ స్కోరు ఎక్స్ట్రార్డినరీగా ఉంటుంది. ఒక సూపర్ నేచురల్ థ్రిల్లర్ కి కావాల్సిన పర్ఫెక్ట్ మ్యూజిక్ ఇచ్చారు.

**వశిష్ట గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

ఓదెల1 లో ఫస్ట్ టైం ఆయనతో కలిసి నటించాను. తను అద్భుతమైన నటుడు. తనతో కలసి యాక్ట్ చేస్తున్నప్పుడు మనం కూడా అద్భుతంగా నటించాలనే ఇన్స్పిరేషన్ వస్తుంది.

**ఇండస్ట్రీలో పదేళ్లు పూర్తి చేసుకున్నారు కదా.. ఈ జర్నీ ఎలా ఉంది?**

ఈ ప్రయాణం ఆనందంగానే ఉంది. అప్స్ అండ్ డౌన్స్ ఉన్నాయి. అయితే ఒక నటిగా నేను ఎప్పుడూ హ్యాపీగానే ఉంటాను. సక్సెస్ ఫెయిల్యూర్ ఏది ఫైనల్ కాదు. పనిచేసుకుంటూ వెళ్లడమే మన చేతిలో ఉంది. ఈ జర్నీలో చాలా విషయాలు నేర్చుకున్నాను. మరో 10 ఏళ్లు నటిగా ప్రయాణిస్తానని నమ్మకం ఉంది.

**మీకు ఎలాంటి క్యారెక్టర్స్ చేయాలని ఉంది?**

ఇప్పటివరకు చాలా జోనర్స్ సినిమాలు ట్రై చేశాను. ఒక ఫుల్ ఫుల్ ఫ్లెడ్జ్ కామెడీ ఎంటర్టైనర్ చేయాలనుంది.

**కొత్త ప్రాజెక్ట్స్ గురించి?**

తెలుగులో ఓ రెండు సినిమాలు రిలీజ్ కు రెడీగా అవుతున్నాయి. ఒక కన్నడ సినిమా చేస్తున్నాను. నెక్స్ట్ మంత్ స్టార్ట్ కాబోతుంది.


IN CINEMAS
APRIL 17TH
ODELA 2
PRODUCED BY
D.MADHU
STORY, SCREENPLAY, DIALOGUES & DIRECTION SUPERVISION
SAMPATH NANDI
DIRECTOR
ASHOK TEJA
DOP SOUNDAR RAJAN.S
MUSIC B.AJANEESH LOKNATH
PRO VAMSI SHEKAR
EDITOR AVINASH
amazon prime



# రాబిన్‌హుడ్‌కి ఆడియన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ రావడం చాలా హ్యాపీగా వుంది

## సక్సెస్ మీట్‌లో డైరెక్టర్ వెంకీ కుడుముల & నిర్మాత వై.రవిశంకర్

**హీరో నితిన్ సమ్మర్ క్లీన్ ఫ్యామిలీ బ్లాక్ బస్టర్ రాబిన్‌హుడ్. శ్రీలీల కథానాయికగా నటించింది. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ హై బడ్జెట్ తో నిర్మించారు. ఈ చిత్రంలో నట కిరీటి రాజేంద్రప్రసాద్ కీలక పాత్ర పోషించారు. ఆస్ట్రేలియా డైనమిక్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ప్రత్యేక అతిథి పాత్రలో నటించారు. మార్చి 28న విడుదలైన ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ తో హౌస్ ఫుల్ కలెక్షన్స్ తో సక్సెస్ ఫుల్ రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సక్సెస్ మీట్ నిర్వహించారు.**

**ప్రెస్ మీట్ లో డైరెక్టర్ వెంకీ కుడుముల మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. ఈరోజు రిలీజ్ అయిన మా రాబిన్ హుడ్ సినిమాకి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. మేము రెండు థియేటర్స్‌ని విజిట్ చేశాము. ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తున్నారు. నితిన్‌గారి పెర్ఫార్మెన్స్‌తో పాటు వెన్నెల కిషోర్‌గారు రాజేంద్రప్రసాద్‌గారి ట్రాక్ ని హిలేరియస్‌గా ఎంజాయ్ చేస్తున్నారు. అలాగే క్లైమాక్స్‌లో వచ్చే ఎమోషన్, ట్విస్ట్‌ల గురించి గొప్పగా మాట్లాడుతున్నారు. ఆడియన్స్ రియాక్షన్ చూస్తున్నప్పుడు చాలా హ్యాపీగా అనిపించింది. సినిమాని చిన్నపిల్లలు కూడా చాలా ఎంజాయ్ చేస్తున్నారు. వార్నర్‌గారి క్యామియోకి కూడా చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఆయన ఎంట్రీకి థియేటర్ అదిరిపోయింది. ఇది ఫ్యామిలీ అందరికీ నచ్చే సినిమా. ఈ ఉగాదికి చాలా మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్ అవుతుంది. అందరూ థియేటర్స్‌కి వెళ్లి సినిమా చూడండి. ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారు'అన్నారు.

**నిర్మాత వై రవిశంకర్ మాట్లాడుతూ..** ఈరోజు రిలీజ్ అయిన మా రాబిన్ హుడ్ సినిమాకి ప్రేక్షకుల నుంచి అద్భుతమైనటువంటి రెస్పాన్స్ రావడం చాలా ఆనందంగా ఉంది. మేము సినిమాని థియేటర్స్‌లో చూసి వచ్చాం. ఆడియన్స్ అందరూ చాలా ఎంజాయ్ చేస్తున్నారు. ఇది ఆడిటోరియంలో సూపర్ హిట్ సినిమా. థియేటర్స్‌లో అందరూ ఎంజాయ్ చేసే క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్. ఫ్యామిలీ యూత్ అందరూ వెళ్లి ఎంజాయ్ చేసే సినిమా. ఇందులో మంచి కథతో పాటు బ్యూటిఫుల్ సాంగ్స్ ఎంటర్టైన్మెంట్ ఫైట్స్ అన్ని ఎలిమెంట్స్ ఉన్నాయి. ఈ సినిమా సమ్మర్‌కి క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా నిలుస్తుందని నమ్ముతున్నాం. ప్రతి షోకి కలెక్షన్స్ పెరుగుతూ వెళ్తున్నాయి. గ్రాడ్యుల్‌గా ఈ సినిమా పెరుగుతూ వెళ్తుందని గట్టిగా నమ్ముతున్నాం. డిస్ట్రిబ్యూటర్స్ అందరు కాల్ చేసి చాలా బాగుందని చెప్పారు. ప్రతి షోకి కలెక్షన్స్ ఇంప్రూవ్ అవుతున్నాయి. సినిమా ఖచ్చితంగా విన్నర్ అవుతుందని నమ్ముతున్నాం. అందరికీ థాంక్ యూ' అన్నారు.

# అర్జున్ S/O వైజయంతి

## సినిమాని అమ్మలందరికీ అంకితం చేస్తున్నాం

**కళ్యాణ్ రామ్, సాయి మంజ్రేకర్, ప్రదీప్ చిలుకూరి, అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ అర్జున్ S/O వైజయంతి బ్లాక్ బస్టర్ డ్యాన్స్ నంబర్ నాయాల్ది సాంగ్ గ్రాండ్ లాంచ్ నందమూరి కళ్యాణ్ రామ్ హైలీ యాంటిసిపేటెడ్ యాక్షన్-ప్యాక్డ్ ఫ్యామిలీ డ్రామా 'అర్జున్ S/O వైజయంతి' ఈ వేసవి సీజన్‌లో బిగ్గెస్ట్ ఎంటర్‌టైనర్‌లలో ఒకటిగా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమా ప్రచార కార్యక్రమాలు దూకుడుగా జరుగుతున్నాయి. టీజర్ భారీ అంచనాలను నెలకొల్పింది. టీజర్ తోనే సినిమా థియేటర్, నాన్ థియేటర్ బిజినెస్ మొత్తం క్లోజ్ అయ్యింది. కళ్యాణ్ రామ్ కెరీర్లో హైయెస్ట్ ప్రీ రిలీజ్ బిజినెస్ జరిగిన సినిమాగా రికార్డు క్రియేట్ చేసింది.**



ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌లపై అశోక్ వర్ధన్ ముప్పా సునీల్ బలుసు నిర్మించిన ఈ చిత్రంలో విజయశాంతి IPS అధికారిగా కీలక పాత్ర పోషించారు. ఈ సినిమా మ్యూజిక్ ప్రమోషన్స్ ని ఫస్ట్ సింగిల్ - నాయల్ది రిలీజ్ చేయడంతో కిక్ స్టార్ట్ చేశారు. ఈ సాంగ్ లాంచ్ నరసరావుపేటలోని రవి కళా మందిర్‌లో భారీగా తరలివచ్చి ఫ్యాన్స్ సమక్షంలో చాలా గ్రాండ్‌గా జరిగింది. ఈ సందర్భంగా అభిమానులు భారీ ర్యాలీని నిర్వహించారు. సాంగ్స్ లాంచ్ ఈవెంట్ గ్రాండ్ సక్సెస్ అయ్యింది. నాయల్ది సాంగ్ కళ్యాణ్ రామ్, సాయి మంజ్రేకర్ మధ్య సిజలింగ్ కెమిస్ట్రీని ప్రజెంట్ చేసింది. అజనీష్ లోక్‌నాథ్ స్వరపరిచిన ఈ ట్రాక్, రఘురామ్ రాసిన లిరిక్స్‌తో సాయి అందం పట్ల కళ్యాణ్ రామ్ అభిమానాన్ని ఆకట్టుకునే శైలిలో అందంగా చిత్రీకరించారు.

సాఫ్ట్ అండ్ మెలోడీగా మొదలైన సాంగ్ క్రమంగా ఊపందు కుంది. అదిరిపోయే డ్యాన్స్ నెంబర్‌గా మారుతుంది. కళ్యాణ్ రామ్ స్టైలిష్, మోడరన్ దుస్తులలో మెరిశారు. డ్యాన్స్ ఫ్లోర్‌లో అతని కమాండింగ్‌తో అదరగొట్టారు. అద్భుతమైన డ్యాన్స్ మూ మెంట్స్ ఆకట్టుకున్నారు. శేఖర్ మాస్టర్ హై-ఎనర్జీ కొరియోగ్రఫీ చేశారు. అద్భుతమైన సాంప్రదాయ చీరలో ధరించిన సాయి మంజ్రేకర్, కళ్యాణ్ రామ్ ఎనర్జీని మ్యాచ్ చేశారు.

ఫస్ట్ సాంగ్ కి వచ్చిన ఇన్స్టంట్ అండ్ ట్రెమండస్ రెస్పాన్స్ తో మ్యూజిక్ ప్రమోషన్లు బ్లాక్ బస్టర్ ప్రారంభం అయ్యాయి. ఈ పాట మ్యూజిక్ చార్టులలో టాప్ సాంగ్‌గా ట్రెండ్ అవుతోంది. సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీ రాజ్ ఈ చిత్రంలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రామ్ ప్రసాద్ సినిమాటోగ్రఫీ అందించగా, తమ్మిరాజు ఎడిటర్. శ్రీకాంత్ విస్సా స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. త్వరలోనే సినిమా రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేయనున్నారు మేకర్స్.



**సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో హీరో నందమూరి కళ్యాణ్ రామ్ మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. పల్నాడు జిల్లాకి రావడం నాకు చాలా ఆనందంగా ఉంది. ఇక్కడ మొట్టమొదటి ఈవెంట్ చేయడం ఇంకా ఆనందంగా ఉంది. నేను పటాస్ తర్వాత ఎప్పుడు బయటికి రాలేదు. పటాస్ సక్సెస్ మీట్‌కి వచ్చాను. ఈ వేడుక చూస్తుంటే సాంగ్ లాంచ్ ఈవెంట్‌లా లేదు అర్జున్ సన్ ఆఫ్ వైజయంతి సక్సెస్‌మీట్‌లా అనిపిస్తుంది. ప్రతిసారి మీ మన్ననలని పొందడానికి ప్రయత్నిస్తుంటాను. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో చెప్పినట్లు అతనొక్కడే సినిమాల ఈ సినిమా కూడా మరో 20లు గుర్తుండిపోయే సినిమా అవుతుంది. ఈ సినిమాలో మా అమ్మ పాత్ర చేసిన విజయశాంతిగారు ఆ క్యారెక్టర్‌ని ఒప్పుకోవడం వల్లే ఈ సినిమా చేయడం జరిగింది. విజయశాంతి గారికి ధన్యవాదాలు. అమ్మలని గౌరవించడం మన బాధ్యత. వాళ్ళ కోసం ఎంత త్యాగం చేసినా తప్పులేదు. ఈ సినిమాని అమ్మలందరికీ అంకితం చేస్తున్నాం. అందరూ క్షేమంగా ఇంటికి వెళ్ళండి. జోహార్ ఎన్టీఆర్. జోహార్ హరికృష్ణ. జై హింద్' అన్నారు.

**డైరెక్టర్ ప్రదీప్ చిలుకూరి మాట్లాడుతూ...** అందరికీ నమస్కారం. నేను ముందు దర్శకుడుగా కంటే ఒక ప్రేక్షకుడిని, మీలానే మాస్ థియేటర్స్‌లో విజిల్స్ కొడుతూ సినిమాలు చూశాను. నందమూరి అభిమానులు కళ్యాణ్‌రామ్‌గారిని ఎలా చూడాలని కోరుకుంటారో ఈ సినిమాలో అలా ఉంటారు. పల్నాటి పౌరుషం మొత్తం ఈ క్యారెక్టర్‌లో ఉంటుంది. కళ్యాణ్ రామ్‌గారి, నిర్మాతలకి, మ్యూజిక్ డైరెక్టర్ అజనీష్ లోక్‌నాథ్‌కి, మా టీమ్ అందరికీ ధన్యవాదాలు.

**నిర్మాత అశోక్ వర్ధన్ ముప్ప మాట్లాడుతూ..** ఈ సాంగ్‌ని పల్నాడులో లాంచ్ చేస్తున్నందుకు మాకు చాలా గర్వంగా ఉంది. ఈ వేడుక చూస్తుంటే సాంగ్ లాంచ్ ఈవెంట్‌లా లేదు మా మూవీ సక్సెస్ ఈవెంట్‌లా ఉంది. ఈ సినిమాకి ప్రాణం కళ్యాణ్‌రామ్‌గారు. మాది కొత్త ప్రొడక్షన్ హౌస్, కొత్త డైరెక్టర్. మమ్మల్ని కళ్యాణ్ రామ్ గారు ఎంతగానో సపోర్ట్ చేశారు. కళ్యాణ్ గారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. డైరెక్టర్ ప్రదీప్‌కి చాలా మంచి ఫ్యూచర్ ఉంటుంది. అందరికీ థాంక్యు'అన్నారు.

**చదలవాడ ఆదిత్య బాబు మాట్లాడుతూ...** అందరికి నమస్కారం. సాంగ్ లాంచ్ ఈవెంట్ నరసరావుపేటలో జరగడం, కళ్యాణ్ రామ్ గారు రావడం మాకు చాలా ఆనందంగా ఉంది. సినిమా యూనిట్ అందరికీ అభినందనలు. టీజర్ సాంగ్ చాలా అద్భుతంగా ఉన్నాయి. పటాస్, బింబిసార లా ఇది కూడా పెద్ద విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. టీం అందరినీ కంగ్రాచ్యులేషన్స్' అన్నారు.


M&M
MYTHRI MOVIE DISTRIBUTORS LLP
అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి
APRIL 11TH RELEASE
IN THEATRES WORLDWIDE
NITIN & BHARATH
RADHAN M N BALREDDY PEEKAY ASHISH TEJA PULALA SANDEEP BOLLA
CHANDRABOSE - RAKENDU MOULI - SRIDHAR SEKHAR VJ - VISHWA RAGHU - YASH - RAM - CHITTI
SANGHAMITRA GADDAM MANASA NUNNA AEROLLA PRAMOD KUMAR
ANANTH KANCHERLA FIRST SHOW VAMSI-SEKHAR
DECCAN DREAMS
MUSIC
PADMASRI ADS

**టీవీ యాంకర్ టర్న్డ్ హీరో ప్రదీప్ మాచిరాజు మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' వేసవిలో వన్ అఫ్ ది బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ గా ఏప్రిల్ 11న థియేటర్లలోకి రావడానికి సిద్ధంగా ఉంది. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను యంగ్ ట్యాలంటెండ్ డైరెక్టర్స్ డుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాంక్స్ %డ% మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎగ్జైటింగ్ ఎంటర్‌టైనర్‌లో దీపికా పిల్లి కథానాయికగా నటిస్తోంది. టీజర్, పాటలు ఇప్పటికే అద్భుతమైన రెస్పాన్స్ అందుకున్నాయి. ఈరోజు, మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు.**



# అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి

## ఫ్యామిలీ అంతా కలిసి ఎంజాయ్ చేసే ఎంటర్‌టైనర్

### - ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో ప్రదీప్ మాచిరాజు

ఈ కథ ఒక మారుమూల గ్రామంలో ఒక ప్రాజెక్ట్‌ను సూపర్ వైజ్ చేయడానికి నియమించబడిన సివిల్ ఇంజనీర్ చుట్టూ నడిచింది, అక్కడ అతను 60 మంది అనుభవం లేని కార్మికులతో పని చేయించాలి గ్రామస్తులలో, ఒకే ఒక అమ్మాయి ఉంది, ఆమె తండ్రి 60 మందిలో ఒకరిని పెళ్లి చేసుకోవాలని అనౌన్స్ చేస్తాడు. ప్రాజెక్ట్ ముందుకు సాగుతున్న కొద్దీ, ఇంజనీర్ మరియు అమ్మాయి ఇద్దరూ ప్రేమలో పడతారు. తర్వాత జరిగే సిచువేషన్స్ చాలా ఎక్సైటింగ్ గా టర్న్ అవుతాయి. నితిన్–భరత్ ద్వయం హ్యూమర్ తో కూడిన ప్రత్యేకమైన కథాంశాన్ని ఎంచుకున్నారు. ఎక్సయిటింగ్ సిచువేషన్స్ తో నవ్వును అందించడంలో వారు విజయం సాధించారు. డైలాగ్స్ ఆకట్టుకున్నాయి. ప్రదీప్ మాచిరాజు తన పాత్రకు పెర్ఫెక్ట్ గా ఫిట్ అయ్యారు, తన టైమింగ్ తో హ్యూమర్ ని అద్భుతంగా పండించారు. దీపికా పిల్లి పెర్ఫార్మెన్స్ కి స్కోప్ వుండే పాత్రలో కనిపించింది. వెన్నెల కిషోర్, సత్య, గెటప్ శ్రీను వినోదాన్ని పుష్కలంగా అందించారు. MN బాల్‌రెడ్డి గ్రామీణ వాతావరణాన్ని అందంగా చూపించారు, రధన్ సంగీతం ప్లజెంట్ గా వుంది. కోదాటి పవన్ కళ్యాన్ ఎడిటర్ . నిర్మాణ విలువలు ఉన్నతంగా వున్నాయి. కథ, డైలాగ్స్ సందీప్ బొల్లా రాశారు. అశిష్టేజ పులాల ప్రొడక్షన్ డిజైనర్. మొత్తంమీద, అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి రొమాన్స్, విలేజ్ డ్రామాతో కూడిన వినోదాత్మకంగా ఉంటుందని ట్రైలర్ హామీ ఇస్తుంది.

**ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో హీరో ప్రదీప్ మాచిరాజు మాట్లాడుతూ..**
అందరికి నమస్కారం. మా టీవీ షోస్ చూసి ఆడియన్స్ అందరూ ఎలా అయితే ఎంటర్టైన్ అయ్యారో అలాగే అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి సినిమాని కూడా ఆడియన్స్ అంతే గొప్పగా ఎంజాయ్ చేస్తారు. సినిమా ఏప్రిల్ 11న రిలీజ్ అవుతుంది. సినిమా ఆద్యంతం ఎంటర్టైన్మెంట్ తో ఉంటుంది. చాలా సరదాగా ఉంటుంది. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుందని నమ్ముతున్నాం. మా టీ థాంక్యూ చాలా కష్టపడి పని చేశారు. కథ నచ్చి అందరూ చాలా ఇష్టంగా ఈ ప్రాజెక్టును చేశారు. మా బెస్ట్ ఫ్రెండ్స్ అందరు కలిసి ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ సినిమా మాలు మంచి గుర్తింపును తీసుకురావాలని కోరుకున్నాం. ఫ్యూచర్లో మరిన్ని మంచి మంచి సినిమాలు చేయడానికి ఈ సినిమా ఒక మెట్టు అవుతుందని భావిస్తున్నాం. పాటలకు టీజర్ ట్రైలర్ కు ప్రేక్షకులు వండర్ఫుల్ సపోర్ట్ అందించారు. సినిమా తప్పకుండా మీ అందరికీ నచ్చుతుందని కోరుకుంటున్నాను'అన్నారు



**హీరోయిన్ దీపిక పిల్లి మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి నా ఫస్ట్ డెబ్యు ఫిలిం ఈ సినిమా నా మనసుకి చాలా నచ్చింది. ఇందులో చాలా స్పెషల్ క్యారెక్టర్ ప్లే చేశాను. తన క్యారెక్టర్ లో అన్ని ఎమోషన్స్ ఉంటాయి. చాలా ఎంజాయ్ చేస్తూ ఈ క్యారెక్టర్ ప్లే చేశాను. అందరూ ఏప్రిల్ 11న థియేటర్స్ లో సినిమా చూసి మమ్మల్ని సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాను'అన్నారు

**డైరెక్టర్ భరత్ మాట్లాడుతూ..** అందరికీ గుడ్ ఈవెనింగ్. నాకు ఈ అవకాశం ఇచ్చిన ప్రదీప్ అన్నకి థాంక్యూ. ఇది ఫ్యామిలీ అంతా కలిసి చూసే సినిమా. ఏప్రిల్ 11న అందరూ ఎంజాయ్ చేస్తారు'

**డైరెక్టర్ నితిన్ మాట్లాడుతూ..** అందరికి నమస్కారం. ముందుగా ప్రదీక్ కి థాంక్యూ. ఈ కథ చెప్పగానే చాలా ఎక్సైట్ అయ్యారు. ఇది బ్యూటిఫుల్ రొమాంటిక్ కామెడీ ఎంటర్. అందరూ థియేటర్స్ కి వచ్చి ఎంజాయ్ చేయొచ్చు. ఫైనల్ కాఫీ చూసాము. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. ఏప్రిల్ 11న అందరూ థియేటర్స్ లో ఈ సినిమా చూడాలని కోరుకుంటున్నాను'అన్నారు.

**టీవీ యాంకర్ టర్న్డ్ హీరో ప్రదీప్ మాచిరాజు మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి'. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను యంగ్ ట్యాలంటెండ్ డైరెక్టర్స్ డుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాంక్స్ %డ% మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎగ్జైటింగ్ ఎంటర్‌టైనర్‌లో దీపికా పిల్లి కథానాయికగా నటిస్తోంది. టీజర్, ట్రైలర్, పాటలు ఇప్పటికే అద్భుతమైన రెస్పాన్స్ అందుకున్నాయి. ఈ సినిమా వేసవిలో వన్ అఫ్ ది బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ గా ఏప్రిల్ 11న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా దర్శకులు నితిన్, భరత్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.**

**ఈ మూవీ జర్నీ ఎలా స్టార్ట్ అయింది?**
మేము టెలివిజన్లో డిఫరెంట్ షోస్ చేశాం. అప్పటినుంచి ప్రదీప్ గారు పరిచయం. ఆయన ఫస్ట్ సినిమాకి చివర్లో ఒక ప్రమోషన్ సాంగ్ షూట్ చేయాల్సి వచ్చింది. అది మాకు ఎక్సయిటింగ్ గా అనిపించింది. ప్రదీప్ గారితో చాలా క్రియేటివ్ థాట్స్ షేర్ చేసుకుంటాం. ఒకసారి ఈ ఐడియా చెప్పాము. బావుందన్నారు. తర్వాత బౌండ్ స్క్రిప్ట్ చేసి మొత్తం నరేషన్ ఇచ్చాం. ఆయనకు నచ్చింది. అలా ఈ మూవీ స్టార్ట్ అయింది.

**అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి పవన్ కళ్యాణ్ గారి టైటిల్ కదా.. ఈ సినిమాకి ఎంత జస్టిఫికేషన్ గా ఉంటుంది?**
ఈ సినిమాకి ఈ టైటిల్ యాప్ట్ అవుతుంది కాబట్టే తీసుకున్నాను. ఇది పవన్ కళ్యాణ్ గారి టైటిల్. కచ్చితంగా పబ్లిసిటీ పరంగా ప్లస్ అవుతుంది. అయితే ఈ యాప్ట్‌గా ఉండడం వల్లనే ఈ టైటిల్‌ని తీసుకోవడం జరిగింది.

**టీవీ నుంచి సినిమాలకి రావడం ఈ జర్నీ ఎలా ఉంది?**
ఇది బ్యూటిఫుల్ జర్నీ. టెలివిజన్ డిఫరెంట్, మూవీ డిఫరెంట్. ఫిక్షన్‌కి నాన్ ఫిక్షన్‌కి చాలా తేడా ఉంటుంది. మేము ఫిక్షన్ కి అసిస్టెంట్ డైరెక్టర్స్‌గా కూడా పనిచేయలేదు. నాన్ ఫిక్షన్‌లో జడ్జిమెంట్ ఈజీగా తెలుస్తుంది. కానీ సినిమా అలా కాదు.. ఒక్కొక్క సీన్ ఒక్కొక్క టైంలో ఒక్కొక్క పరిస్థితిలో షూట్ చేయాల్సి వస్తుంది. దాన్ని రియాక్షన్ ఎలా ఉంటుందో సినిమా రిలీజ్ అయినంత వరకు అర్థం కాదు. అయితే మాకు చాలామంచి టీం ఉంది. మా డిఓపి బాల్‌రెడ్డిగారు, మ్యూజిక్ రదన్ చాలా అద్భుత మైన వర్క్ ఇచ్చారు. మంచి టీం వర్క్‌తో సినిమాని అద్భుతంగా చేసాం.

# ఎంజాయ్ చేస్తారు

### - డైరెక్టర్స్ నితిన్ & భరత్



**మీరు స్కిట్స్ ఎక్కువ చేసేవారు కదా.. దాని నుంచి ఏమైనా తీసుకున్నారా?**
ప్రతి స్కిట్ ఒక కథ. అయితే సినిమా కొంచెం పెద్ద కథ. ఇందులో కామెడీ అంతా కూడా చాలా సిచువేషనల్‌గా ఉంటుంది. చాలా ఆర్గానిక్‌గా ఉంటుంది. ఇందులో సిచువేషన్ కామెడీ ఎక్కువగా ఉంటుంది, ఇది ఒక రొమాంటిక్ ఎంటర్టైనర్ లాగా ఉంటుంది. బ్రహ్మానందంగారు. సత్యగారు పాత్రలన్నీ కథలో ఆర్గానిక్‌గా ఉంటాయి. ఆ పాత్రలని ఆడియన్స్ ఎంజాయ్ చేస్తారు.


**హీరోయిన్ దీపిక పిల్లి క్యారెక్టర్ గురించి?**
ఒక తెలుగు అమ్మాయితో ఈ క్యారెక్టర్‌ని చేయించాలనుకున్నాం. దానికి తగ్గట్టే ఆడిషన్ చేసాం. ఆ పాత్రకు తను పర్ఫెక్ట్‌గా ఫిట్ అయింది. తన క్యారెక్టర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది.

**మైత్రి మూవీ మేకర్స్‌కి చూపించి రిలీజ్ చేస్తున్నారా?**
మైత్రి మూవీ మేకర్స్ సినిమాని చూశారు. వారికి సినిమా చాలా నచ్చింది. సినిమాలో చాలా పొటెన్షియల్ ఉందని చెప్పారు. ఇది సమ్మర్‌కి రావా ల్సింది సినిమా అని వారే రిలీజ్ డేట్ ఆలోచించి ఫిక్స్ చేశారు. వారే మా ఫస్ట్ ఆడియన్స్. వారి రియాక్షన్ చూసిన తర్వాత మాకు చాలా ఆనం దంగా అనిపించింది. ఈ సమ్మర్‌లో ఫ్యామిలీ అంతా కలిసి ఎంజాయ్ చేసే సినిమా ఇది. ఖచ్చితంగా అందరిని ఎంటర్టైన్ చేస్తుంది.

**నిర్మాతల సపోర్ట్ గురించి ?**
ప్రదీప్‌గారి ఫ్రెండ్స్ అందరూ కలిసి చేశారు. నిర్మాతల నుంచి చాలా సపోర్ట్ వుంది. మేము అడిగినదంతా ఇచ్చారు.

**రధన్ మ్యూజిక్ గురించి?**
రధన్ బ్యూటిఫుల్ మ్యూజిక్ ఇచ్చారు. ఇందులో మంచి డాన్స్ నంబర్స్ ఉన్నాయి. ప్రదీప్‌గారు చాలా అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు. తనని డిఫరెంట్‌గా ప్రొజెక్ట్ చేసాము. రధన్‌గారు సినిమా సోల్‌కి తగ్గ మ్యూజిక్ ఇచ్చారు. కథకి చాలా పర్సనల్‌గా కనెక్ట్ అయి మ్యూజిక్ చేశారు. అలాగే శేఖర్ మాస్టర్‌గారి కొరియోగ్రఫీకి మంచి రెస్పాన్స్ వచ్చింది.

**డైరెక్టర్స్‌గా నెక్స్ట్ ప్రాజెక్ట్స్ చేస్తున్నారా?**
కొన్ని కాన్సెప్ట్స్ ఉన్నాయి. రిలీజ్ తర్వాత వాటి గురించి ఆలోచించాలి.




# 'మోగ్లీ 2025' నుంచి

## 'నోలన్'గా బండి సరోజ్ కుమార్ ఫస్ట్ లుక్

**తన తొలి చిత్రం బబుల్ గమ్‌లో తన అద్భుతమైన నటనతో అలరించిన యంగ్ హీరో రోషన్ కనకాల ప్రస్తుతం 'మోగ్లీ 2025'లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి నేషనల్ అవార్డ్ విన్నింగ్ 'కలర్ ఫోటో' డైరెక్టర్ సందీప్ రాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై విజనరీ ప్రొడ్యూసర్ టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.**

ఈ చిత్రంలో మల్టీ ట్యాలెంటెడ్ బండి సరోజ్ కుమార్ ఓ పవర్ ఫుల్ పాత్రని పోషిస్తున్నారు. ఈ రోజు నోలన్ గా ఆయన పాత్రని పరిచయం చేస్తూ ఫస్ట్ లుక్ ని రిలీజ్ చేశారు మేకర్స్. కాండిల్ తో సిగరెట్ వెలిగిస్తూ ఇంటెన్స్ గా చూస్తున్న ఫస్ట్ లుక్ అదిరిపోయింది. ఈ చిత్రంలో ఆయన పాత్ర ఎంత రూత్ లెస్ గా వుండబోతోందో ఈ పోస్టర్ తెలియజేస్తోంది. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా గ్లింప్స్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. గ్లింప్స్ రోషన్‌ను హై-ఆక్టేన్ యాక్షన్ అవతార్‌లో చూపించింది. ఈ చిత్రంతో సాక్షి సాగర్ మడోల్కర్ హీరోయిన్ గా అరంగేట్రం చేస్తున్నారు.

ఈ చిత్రానికి రామ మారుతి ఎం సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు, కాల భైరవ సంగీతం అందిస్తున్నారు. కోదాటి పవన్ కళ్యాణ్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. కిరణ్ మామిడి ఆర్ట్ డిపార్ట్‌మెంట్‌ను పర్యవేక్షిస్తుండగా, నటరాజ్ మాదిగొండ యాక్షన్ సన్నివేశాలను కొరియోగ్రాఫర్ చేస్తున్నారు. స్క్రీన్‌ప్లేను రామ మారుతి ఎం, రాధాకృష్ణ రెడ్డి రాశారు.

ప్రతిభావంతులైన తారాగణం, టెక్నికల్ టీంతో రూపొందుతున్న మోగ్లీ 2025 సినీ ప్రేక్షకులకు ఒక గొప్ప సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది. మోగ్లీ 2025 ఈ సంవత్సరం చివర్లో విడుదల కానుంది.

**తారాగణం:** రోషన్ కనకాల, సాక్షి సాగర్ మడోల్కర్, బండి సరోజ్ కుమార్

**సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం:** సందీప్ రాజ్

**నిర్మాతలు:** టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్

**బ్యానర్:** పీపుల్ మీడియా ఫ్యాక్టరీ

**సంగీతం:** కాల భైరవ

**డిఓపి:** రామ మారుతి ఎం

**ఎడిటర్:** కోదాటి పవన్ కళ్యాణ్

**ఆర్ట్:** కిరణ్ మామిడి

**యాక్షన్:** నటరాజ్ మాడిగొండ

**సహ రచయితలు:** రామ మారుతి. ఎం %డ% రాధాకృష్ణ రెడ్డి

**పీఆర్వో:** వంశీ-శేఖర్

**'కొత్తవారిని తయారు చేయడంలో ఆనందం వేరు. మంచి కథలకు, కొత్త టాలెంట్ ని ఎంకరేజ్ చేయడానికి కథాసుధ గొప్ప వేదిక'అన్నారు దర్శకేంద్రుడు కే రాఘవేంద్రరావు. కే రాఘవేంద్రరావు, దర్శకుడు సతీష్ వేగేశ్న సూపర్ విజన్ లో ఈటీవీ విన్ లో ప్రసారం కానుంది కథాసుధ. ప్రతి ఆదివారం ఓ అద్భుతమైన కథతో అలరించబోతోంది. 'కథాసుధ' కి సంబధించిన టైటిల్, ప్రోమో లాంచ్ ఈవెంట్ ఈ రోజు గ్రాండ్ గా జరిగింది. ఈ ఈవెంట్ లో బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి, డైరెక్టర్ సతీష్ వేగ్నేశ, బివిఎస్ రవి, తనికెళ్ళభరణి తో పాటు కథాసుధ టీం అంతా పాల్గొన్నారు.**

# మంచి కథలకు, కొత్త టాలెంట్‌ని ఎంకరేజ్ చేయడానికి కథాసుధ గొప్ప వేదిక



**దర్శకేంద్రుడు కే రాఘవేంద్రరావు మాట్లాడుతూ...** అందరికీ నమస్కారం. బిగినింగ్ డేస్ లో దర్శకుడు కావాలని అవకాశాల కోసం చాలా ఇబ్బంది పడతాం. ఎన్నో సక్సెస్ఫుల్ సినిమాలు తీసిన తర్వాత నాకు ఒక ఆలోచన వచ్చింది. పాత నీరు వెళ్లి కొత్త నీరు రావడం సహజం. మనం ఫ్యూచర్ లో ఏం చేయాలి అని ఆలోచిస్తున్నప్పుడు ..అప్పుడే ఈటీవీ కూడా స్టార్ట్ అయింది. ఈటీవీ ద్వారా రామోజీరావు గారు, బాపినీడు గారు, అజయ్ శాంతి గారు అందరం కలిసి శాంతినివాసం సీరియల్ స్టార్ట్ చేశాం. కొత్త దర్శకుల్ని రచయితల్ని నటీనటుల్ని పరిచయం చేయొచ్చు అనే ఉద్దేశంతో చేసిన కార్యక్రమం ఇది. శాంతి నివాసం ద్వారా రాజమౌళిని పరిచయచేసి తర్వాత దర్శకుడిగా స్టూడెంట్ నెంబర్ వన్ సినిమాని చేయడం జరిగింది. దానికి బహుమతిగా రాజమౌళి బాహుబలి సినిమాని ఇచ్చారు. శాంతి నివాసం నుంచి ఇప్పుడు కలిసుందాం రా వరకు ఈటీవీ కి నాకు ఆ అనుబంధం కొనసాగుతూనే ఉంది. యూట్యూబ్లో చాలా అద్భుతమైనటువంటి ప్రతిభావంతులు ఉన్నారు. మంచి డైలాగ్స్ కథలు రాసిన వారిని సెలెక్ట్ చేసాం. కొత్తవారిని తయారు చేయడంలో ఆనందం వేరు. ఇందులో నాలుగు ముప్పై నిమిషాల నిడివి గల సినిమాలు 17 రోజుల్లో తీశాం. కొత్త టాలెంట్ ని ఎంకరేజ్ చేయడానికి కథా సుధా గొప్ప వేదిక. కొత్త దర్శకులు రచయితలు నటీనటులు దీంతో పరిచయం కావడం చాలా ఆనందంగా వుంది'అన్నారు



**బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. ప్రారంభమైన యాడాదిలోనే ఈటీవీ విన్ తనకంటూ ఒక డిఫరెంట్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. కుటుంబం అంతా కలిసి చూడదగ్గ హెల్ది కంటెంట్ తో ఆకట్టుకుంటుంది. కథాసుధ చాలా గొప్ప ఆలోచన. మంచి కథలు, కొత్త ప్రతిభను తీసుకురావడానికి ఇది మంచి వేదిక. స్మాల్ స్క్రీన్ నుంచి బిగ్ స్క్రీన్ కి వెళ్లాలని డ్రీమ్ అందరికీ ఉంటుంది. కానీ బిగ్ స్క్రీన్ లో అద్భుతమైనటువంటి మరపురాని చిత్రాలను తీసిన దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు గారు కొత్త ప్రతి పని ప్రోత్సహించడానికి ముందుకు రావడం నాకు చాలా ఇన్స్పైరింగ్ గా అనిపించింది. ఆయన్ని చూసి చాలా నేర్చుకోవాలి. ఆయన తపనకి హ్యాట్సాఫ్. ఒక కథ కామన్ మ్యాన్ కి అర్థమయ్యేలా ఉండాలి. 20 నిమిషాల్లో ఒక చక్కని కథని ఎంతమంది మంచి ఆర్టిస్టులు టెక్నీషియన్స్ తో చేసేలా ప్రోత్సహిస్తున్న రాఘవేంద్రరావు గారికి సతీష్ గారికి నా బెస్ట్ విషెష్. ఈ ప్రాజెక్టుకి పనిచేస్తున్న అందరి డ్రీమ్స్ ఫుల్ ఫిల్ కావాలని కోరుకుంటున్నాను'అన్నారు

**దర్శకుడు సతీష్ వేగేశ్న మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. బాపినీడి గారికి, ఈటీవీ విన్ నితిన్, సాయికి థాంక్యూ. శతమానం భవతి డైరెక్టర్ అనగానే నాకు ఇచ్చే రెస్పెక్ట్ వేరే విధంగా ఉంటుంది. వారి కళ్ళల్లో తెలియని ఒక అభిమానం ఉంటుంది. ఎంత గొప్ప సినిమా అని చెప్తుంటారు. అలాంటి కథలు నా దగ్గర చాలా ఉన్నాయి. కానీ వాటిని సినిమాగా తీయాలంటే కమర్షియల్ గా వర్కౌట్ అవుతుందా లేదా అని అనుకుంటున్న సమయంలో ఈ టీవీ వారిని కలవడం జరిగింది. నేను చెప్పిన ఐదు కథలని సింగిల్ సిట్టింగ్ లో ఓకే చేశారు. ఐదు కథలని 20 రోజుల్లో తీశాం. ఈ కథలన్నీ మీకు అలరిస్తాయి. ఇందులో మిమ్మల్ని తట్టి లేపే జ్ఞాపకాలు ఉంటాయి. మీరు మర్చిపోలేని అనుభూతులు ఉంటాయి. మా టీమ్ అందరికీ థాంక్యు. ఈ అవకాశం ఇచ్చిన ఈటీవీ వారికి కృతజ్ఞతలు'అన్నారు.

**డైరెక్టర్ బివిఎస్ రవి మాట్లాడుతూ..** కమర్షియల్ సినిమా పితామహుడు కే రాఘవేంద్రరావు గారు. ఆయన కథల్లో గొప్ప డ్రామా ఉంటుంది. నేర్చుకోవడానికి చాలా విషయాలు ఉంటాయి. సినిమా ఎంత నిడివి ఉన్న కథ 20 నిమిషాలే ఉంటుంది. అలాంటి కథలని కథాసుధగా తీసుకురావడం ఈటీవీ వారి గొప్ప ప్రయోగం. ఈనాడు అంటేనే మంచి కథలు. ఉషాకిరణ్ మూవీస్ ద్వారా ఎన్నో మంచి కథలు ప్రేక్షకులకు చూపించారు. నితిన్ సాయి చాలా కమిట్మెంట్ ఉన్న పర్సన్స్. రాఘవేంద్రరావు గారు, సతీష్ గారి మార్గదర్శక మార్గదర్శకంలో ఈ కార్యక్రమం మొదలవడం చాలా ఆనందంగా ఉంది. ఇది చాలా పెద్ద సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాను'అన్నారు.

**యాక్టర్ తనికెళ్ల భరణి మాట్లాడుతూ...** అందరికీ నమస్కారం. రామోజీరావు గారు మహనీయుడు. ఆయన ఆశయాలు ఎప్పుడూ కూడా చిరస్మరణీయంగా ఉంటాయి. మా రాఘవేంద్రరావు గారితో పరిచయం నా సౌభాగ్యం. ఈటీవీ చాలా గొప్ప వేదిక కథలకు పరమాద్భుతమైనటువంటి వేదిక. భవిష్యత్తులో మరిన్ని అద్భుతమైన కథలు, దర్శకులని ఈ వేదిక ఇవ్వబోతోంది. సతీష్ వేగ్నేష కథ చెప్పిన వెంటనే ఓకే అన్నాను. చాలా అద్భుతంగా చేశాడు. ఈటీవీ విన్ లో వచ్చే ఈ కథలు మన హృదయంలో దాచుకున్నదగ్గవి'అన్నారు.

# ఆశిష్ హీరోగా శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ మైల్ స్టోన్ 60వ మూవీ అనౌన్స్‌మెంట్



**ప్రతిష్టాత్మక శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాతలు దిల్ రాజు, శిరీష్ తమ 60వ ప్రొడక్షన్ ని అనౌన్స్ చేశారు. ఇది వారి విజయవంత చిత్ర నిర్మాణ ప్రయాణంలో మెయిన్ మైల్ స్టోన్ ని సూచిస్తుంది. ఈ మూవీలో రౌడీ బాయ్స్, లవ్ మీ చిత్రాలలో అద్భుతమైన నటనతో ఆకట్టుకున్న ఆశిష్ హీరోగా నటిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ తో న్యూ డైరెక్టర్ ఆదిత్యరావు గంగాసాని డెబ్యు చేస్తున్నారు.**

ఈ మూవీ హైదరాబాద్ ఓల్డ్ సిటీ నేపథ్యంలో సెట్ చేయబడింది, ఆశిష్ లోకల్‌గాయ్‌గా కనిపిస్తున్నారు. ఈ నేపథ్యం కథకు రగ్గడ్ అండ్ గ్రిట్టీ ఎట్మాస్పియర్‌తో ఇంటెన్స్‌ని యాడ్ చేస్తోంది. ఇప్పటికే తన మునుపటి పాత్రలలో వెర్సటాలిటీని ప్రజెంట్ చేసిన ఆశిష్, ఈ చిత్రం కోసం పూర్తిగా మేకోవర్ కానున్నారు. మరింత ఇంటెన్స్, మాస్-ఓరియెంటెడ్ లుక్‌లో కనిపించబోతున్నారు. డెబ్యు డైరెక్టర్ ఆదిత్యరావు గంగాసాని ఈ సినిమా కోసం హైదరాబాద్ బ్యాక్ డ్రాప్‌లో అద్భుతమైన కథని రెడీచేశారు. ఎక్సయిట్మెంట్‌ని మరింత పెంచుతూ, నిర్మాతలు న్యూ ట్యాలెంట్ కోసం ముఖ్యంగా హైదరాబాద్ యాసని ఫ్లూయంట్‌గా మాట్లాడే వారికోసం కాస్టింగ్‌కాల్‌ని అనౌన్స్ చేశారు. ఈ నటీనటుల ఎంపిక అన్ని వయసుల నటులకు ఓపెన్‌గా వుంటుంది. ఇది ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో భాగం కావడానికి గొప్ప అవకాశం అందిస్తుంది. అద్భుతమైన ట్రాక్ రికార్డ్ గల శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ మరోసారి హై బడ్జెట్, హై ప్రొడక్షన్ వాల్యూస్ గల చిత్రాన్ని అందించడానికి సిద్ధంగా ఉంది. ఇతర వివరాలను మేకర్స్ త్వరలో అనౌన్స్ చేస్తారు.

# మ్యాడ్ స్క్వేర్‌కి కుటుంబ ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు

**వేసవిలో వినోదాన్ని పంచడానికి థియేటర్లలో అడుగుపెట్టిన 'మ్యాడ్ స్క్వేర్' చిత్రం ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ పొందుతూ, భారీ వసూళ్లతో దూసుకుపోతోంది. బ్లాక్ బస్టర్ చిత్రం 'మ్యాడ్'కి సీక్వెల్ గా రూపొందిన ఈ 'మ్యాడ్ స్క్వేర్'లో నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ ప్రధాన పాత్రలు పోషించారు. కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై హారిక సూర్యదేవర, సాయి సౌజన్య నిర్మించారు. ఈ చిత్రానికి సూర్యదేవర నాగవంశీ సమర్పకులు. భీమ్స్ సిసిరోలియో పాటలను స్వరపరచగా, తమన్ నేపథ్య సంగీతం అందించారు. భారీ అంచనాల నడుమ 'మ్యాడ్ స్క్వేర్' చిత్రం మార్చి 28న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. థియేటర్లలో నవ్వులు పూయిస్తున్న ఈ చిత్రం.. మూడు రోజులలోనే ప్రపంచవ్యాప్తంగా రూ.55.2 కోట్లకు పైగా గ్రాస్ రాబట్టింది. ఈ నేపథ్యంలో తాజాగా మీడియాతో ముచ్చటించిన దర్శకుడు కళ్యాణ్ శంకర్ తన ఆనందాన్ని పంచుకున్నారు.**



దర్శకుడు కళ్యాణ్ శంకర్

**'మ్యాడ్'కి రెట్టింపు వినోదం 'మ్యాడ్ స్క్వేర్'తో అందిస్తామని చెప్పారు. ఆ మాట నిలబెట్టుకున్నాం అనుకుంటున్నారా?**

చ్చితంగా. స్వయంగా కొన్ని థియేటర్లకు వెళ్ళి చూశాం. చిన్న, పెద్ద అనే తేడా లేకుండా అందరూ సినిమా చూసి బాగా ఎంజాయ్ చేస్తున్నారు. మ్యాడ్ ఎక్కువగా యువతకి చేరువైంది. కానీ, మ్యాడ్‌స్క్వేర్ చిత్రాన్ని యువతతోపాటు, కుటుంబ ప్రేక్షకులు కూడా ఆదరిస్తున్నారు.

**ఈ స్థాయి స్పందన ముందే ఊహించారా?**

లేదండి. సినిమాకి మంచి ఆదరణ లభిస్తుందనే నమ్మకం ఉంది కానీ, మ్యాడ్-1 ఫుల్ రన్ కలెక్షన్స్ ని మొదటి రోజే రాబట్టే స్థాయిలో మ్యాడ్ స్క్వేర్ పై అంచనాలు ఉన్నాయని అసలు ఊహించలేదు.

**"పెద్ద కథ ఆశించి సినిమాకి రాకండి, సరదాగా నవ్వుకోవడానికి రండి" అని ముందే చెప్పడం ఎంతవరకు ప్లస్ అయింది?**

చాలా ప్లస్ అయింది. మన సినిమా ఎలా ఉండబోతుందో ముందే చెబితే, ప్రేక్షకులకు అందుకు తగ్గ అంచనాలతోనే థియేటర్‌కి వస్తారు. రాజమౌళిగారు కూడా సినిమా మొదలుపెట్టే ముందే కథ ఇలా ఉండబోతుంది అని చెప్తుంటారు. అలా చెప్పడం వల్ల ప్రేక్షకులను మనం ముందే ప్రిపేర్ చేసినట్టు అవుతుంది.

**సెకండ్ హాఫ్ డల్ అయిందనే మాటలు కొన్ని వినిపించాయి కదా?**

మొదటి షోకి కొందరు అలా అన్నారు కానీ, తర్వాత షోల నుంచి ఫస్ట్ హాఫ్ కంటే సెకండ్ హాఫ్ ఇంకా ఎక్కువ ఎంజాయ్ చేస్తున్నారు. ముఖ్యంగా సెకండ్ హాఫ్‌లో సునీల్‌గారికి, మురళీధర్‌గారికి మధ్య వచ్చే సన్నివేశాలను చూసి ఫ్యామిలీ ఆడియన్స్ బాగా నవ్వుకుంటున్నారు.

**మీకు వచ్చిన బెస్ట్ కాంప్లిమెంట్ ఏంటి..?**

మా ఫ్రెండ్ వాళ్ళ మదర్ థియేటర్ లో సినిమా చూసి 15 ఏళ్ళు అవుతుంది. అలాంటావిడ మ్యాడ్ స్క్వేర్ టీజర్ చూసి, సినిమాకి తీసుకెళ్లమని అడిగారట. సినిమా చూస్తూ నవ్వినవ్వి కళ్ళలో నీళ్లు తిరిగాయి అన్నారట. ఆ వయసు వాళ్ళు నా సినిమా చూసి, అంతలా నవ్వుకున్నామని చెప్పడాన్ని.. నేను బెస్ట్ కాంప్లిమెంట్ గా భావిస్తున్నాను.

**నిర్మాత చినబాబు గారి గురించి?**

చినబాబుగారు మొదటి నుంచి మాకు ఎంతో సపోర్ట్‌గా నిలిచారు. రైటింగ్, షూటింగ్ విషయంలో ఆయన ఎన్నో సూచనలు ఇచ్చారు.

**ఎడిటర్ నవీన్ నూలి గారి గురించి?**

ఈ సినిమా ఇంత బాగా రావడంలో ఎడిటర్ నవీన్ నూలి గారి పాత్ర ఎంతో ఉంది. సినిమా అంతా తీయడం అయిపోయిన తర్వాత ఎడిటింగ్ చేయడం కాకుండా, షూటింగ్ దశ నుంచి మాతో ట్రావెల్ అయ్యారు. ప్రతి షెడ్యూల్ కి ముందు ఆయనతో చర్చించి, క్రిస్ప్ రన్ టైం వచ్చేలా చేశాము.

**ఓవర్సీస్ 1 మిలియన్ కలెక్ట్ చేయడం ఎలా అనిపించింది?**

చాలా సంతోషంగా ఉందండి. 1 మిలియన్ అనేది పెద్ద విషయం కదా. అలాంటిది తక్కువ టైంలోనే ఆ మార్క్ ని అందుకోవడం ఆనందంగా ఉంది.

**రవితేజ గారితో సూపర్ హీరో సినిమా చేయబోతున్నారు కదా. దానిలో కూడా కామెడీ ఉంటుందా?**

ఖచ్చితంగా కామెడీ ఉంటుంది. అలాగే సినిమా కొత్తగా ఉంటుంది. సూపర్ హీరోకి ఒక మంచి బ్యాక్ స్టోరీ ఉంటుంది. ఇది సైన్స్ ఫిక్షన్ కాదు. పూర్తిగా ఫిక్షన్.

**మీ బలం ఏంటి?**

కామెడీ అయినా ఎమోషన్ అయినా ఊహించనివిధంగా రావాలి. అలా తీసుకురావడమే నా బలం అని నేను నమ్ముతాను. ఇప్పుడు ఇది జరుగుతుందని అందరూ అనుకున్నప్పుడు, అది జరగకూడదు. కానీ, అది కన్విన్సింగ్ ఉండాలి.

# సేతు

## రామాయణ మహాకావ్యంలో ఎపిక్ విజువల్ వండర్

**ప్రముఖ నిర్మాత అభిషేక్ నామ ఎక్స్ ట్రార్డినరీ కథలను ప్రేక్షకులు ముందుకు తీసుకురావడంలో పేరుపొందారు. ఇప్పుడు, ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'సేతు' నిర్మించేందుకు సిద్ధమయ్యారు. హరి కృష్ణ ఈ చిత్రానికి మరొక ప్రత్యేకతను జత చేస్తూ, సేతు ప్రేక్షకులను అలరించేలా మాత్రమే కాకుండా అద్భుతమైన క్వాలిటీతో విజువల్ వండర్‌గా రూపొందిస్తున్నారు.**



పాపులర్ విజువల్ ఎఫెక్ట్స్ ఆర్టిస్ట్ హరి కృష్ణ, పుష్ప, దసరా వంటి బ్లాక్‌బస్టర్లకు తన అద్భుతమైన గ్రాఫిక్స్‌తో గుర్తింపు పొంది, ఇప్పుడు దర్శకుడిగా మారి ప్రేక్షకులను చారిత్రక గాథల్లోకి తీసుకెళ్లడానికి సిద్ధమయ్యారు. ఆయన అప్ కమింగ్ సినిమా సేతు, రామాయణ కథాప్రపంచాన్ని అద్భుతమైన విజువల్ ఎఫెక్ట్స్‌తో బ్లెండ్ చేస్తూ ఒక కొత్త అనుభూతిని అందించనుంది.

15 సంవత్సరాలుగా **VFX** పరిశ్రమలో పని చేసిన హరికృష్ణ, సినిమాటిక్ కలలను విజువల్ వండర్‌గా ఆవిష్కరించడంలో నైపుణ్యాన్ని సాధించారు. సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన పలు చిత్రాలకు విశేషమైన విజువల్ ఎఫెక్ట్స్ అందించిన ఆయన, ఇప్పుడు సేతు ద్వారా దర్శకుడిగా మారి భారతీయ ఎపిక్ సినిమాలకు కొత్త నిర్వచనాన్ని ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు.

సేతు భారతీయ పురాణాలలో ప్రసిద్ధమైన సంఘటనల ఆధారంగా రూపొందిన ఇప్పటివరకూ వినని కల్పిత కథ. రామాయణంలోని యుద్ధాలు, వీర గాథలు, త్యాగం, ధర్మబద్ధత వంటి అంశాలను ఈ కథలో ప్రతిబింబించనున్నారు. ప్రేక్షకులు యుద్ధ దృశ్యాలు, విస్తృతమైన ప్రకృతి దృశ్యాలు, పురాణ గాథల స్ఫూర్తిని అందించే విలక్షణమైన పాత్రలతో ఒక గొప్ప అనుభూతిని పొందనున్నారు.



ప్రేక్షకులు సేతు విడుదలను ఆసక్తిగా ఎదురుచూస్తుండగా, ఎపిక్ కథనాన్ని ఆధునిక టెక్నాలజీ ద్వారా మళ్ళీ విన్నూత్నంగా ఎక్స్ పీరియన్స్ చేసే అవకాశం ఈ చిత్రంలో లభించనుంది. ఇది కేవలం సినిమా మాత్రమే కాదు-హరి కృష్ణ, అభిషేక్ నామ కలిసి భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని ఘనంగా ప్రజెంట్ చేసే ఒక విజువల్ వండర్. సేతు ఖచ్చితంగా ఒక చిరస్మరణీయమైన చిత్రం గా నిలవనుంది.


SVCC
BAPINEEDU . B PRESENTS
SRI VENKATESWARA CINE CHITRA LLP
'STAR BOY'
SIDDU
JACK
BVSN PRASAD
BHASKAR
VIJAY K CHAKRAVARTHI
NAVIN NOOLI
AVINASH KOLLA
ACHU RAJAMANI
SAM CS
BOBBILI SURESH
NARASIMHACHARY CHENNOJU
OGGU RR
VAMSI KAKA
APRIL
10
2025
WORLDWIDE
RELEASE
Junglee MUSIC
powered by TIMES MUSIC
NETFLIX

# 28 °C మూవీ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది

**ఎమోషనల్ థ్రిల్లర్ లవ్ స్టోరీ మూవీ "28°C" తో ప్రొడ్యూసర్‌గా ఎంట్రీ ఇస్తున్నారు యువ నిర్మాత సాయి అభిషేక్. ఆయన వీరాంజనేయ ప్రొడక్షన్స్ బ్యానర్ పై నవీన్ చంద్ర, షాలినీ వడ్నికట్టి హీరో హీరోయిన్లుగా ఈ సినిమాను నిర్మించారు. "పొలిమేర" ఫేమ్ డైరెక్టర్ డా. అనిల్ విశ్వనాథ్ తన మొదటి సినిమాగా "28°C" రూపొందించారు. ఈ సినిమా ఈ నెల 4వ తేదీన గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో "28ళీ%జ%" మూవీ హైలైట్స్ తెలిపారు నిర్మాత సాయి అభిషేక్.**



- నేను, డైరెక్టర్ డా. అనిల్ విశ్వనాథ్ క్లోజ్ ఫ్రెండ్స్. మూవీస్ మీద మా ఇద్దరికీ ప్యాషన్ ఉండేది. అనిల్ క్షణం సినిమాకు డైరెక్షన్ డిపార్ట్ మెంట్ లో జాయిన్ అయ్యాడు. నేను కూడా డైరెక్షన్ వైపు ప్రయత్నాలు చేశాను. కొద్ది రోజుల తర్వాత మనమే కలిసి మూవీ చేద్దామని నేను, అనిల్ నిర్ణయించుకున్నాం. "28°C" అనే టెంపరేచర్ పాయింట్‌తో అనిల్ విశ్వనాథ్ చెప్పిన కథ ఇంప్రెస్ చేసింది. ప్రేక్షకులకు కూడా ఇది కొత్త అనుభూతిని ఇస్తుందనే నమ్మకంతో మూవీ స్టార్ట్ చేశాం.
- మొదట ఈ మూవీకి వేరే హీరోలను అనుకున్నా, నవీన్ చంద్ర కే బాగుంటుందనే నిర్ణయించాం. ఈ మూవీకి ఫస్ట్ అనుకున్న హీరోయిన్ అంజలి. కొంత ట్రెండీగా కొత్తఫేస్ ఉంటే బా గుంటుందని షాలినీని తీసుకున్నాం. వైజాగ్‌లో షూటింగ్ స్టార్ట్ చేశాం. అక్కడి నుంచి గోవా, ఆ తర్వాత జార్జియా వెళ్లాం. ప్రొడక్షన్ విషయంలో రాజీ పడకుండా హై క్వాలిటీతో మూవీ చేశాం. సినిమా కంటెంట్ మీద మా టీమ్ అందరికీ మంచి నమ్మకం ఉండేది.
- 2019లోనే "28°C" మూవీ రెడీ అయ్యింది. 2020 మేలో రిలీజ్ చేయాలని అనుకున్నాం. కరోనా పాండమిక్ వల్ల థియేటర్స్‌లో రిలీజ్ చేయడం కుదర లేదు. ఓటీటీ ఆఫర్స్ వచ్చినా ఈ ప్లాట్ ఫామ్స్‌కు ఇంత డిమాండ్ ఏర్పడుతుందని అప్పుడు ఊహించ లేదు. థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ కోసం సినిమా కదా థియేటర్స్‌లోనే రిలీజ్ చేయాలనే కోరిక ఉండేది. నా కో ప్రొడ్యూసర్స్, అనిల్, టీమ్ అందరితో డిస్కస్ చేశాక వాళ్ల సపోర్ట్‌తో థియేటర్స్‌లోనే రిలీజ్ చేయాలని పట్టుదలగా వేచిచూశాం. కొద్దిరోజుల్లో అంతా మామూలుగా అవుతుందని అనుకుంటే, అది కొన్ని నెలల పాటు సాగింది. అలా మా మూవీ రిలీజ్ ఆలస్యమైంది. వంశీ నందిపాటిగారి ఇనిషేటివ్‌తో ఈ నెల 4న మా "28°C" సినిమాను థియేట్రికల్‌గా రిలీజ్ చేయబోతున్నాం.
- ఈ మూవీ చేసే క్రమంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర య్యాయి. మూవీ వైజాగ్‌లో ప్రారంభించినప్పుడే నా కాలు ఫ్రాక్చర్ అయ్యింది. ఆ తర్వాత జార్జియాలో షూటింగ్‌కు వెళ్లినప్పుడు అక్కడి అధికారులు అనుమతి ఇవ్వక ప్రాబ్లమ్స్ ఫేస్ చేశాం. మేము షూటింగ్ కోసం ఎంతో ఖర్చు పెట్టామని అక్కడి మీడియా ద్వారా తెలుసుకుని జార్జియా ఆఫీసర్స్ చిత్రీకరణకు పర్మిషన్ ఇచ్చారు. ఎన్ని సమస్యలు వచ్చినా కంటెంట్ మీద నమ్మకంతో ఇప్పటిదాకా కాన్ఫిడెంట్‌గా ఉన్నాము. ప్రేక్షకులు థియేటర్స్‌లో మా సినిమాకు మంచి రెస్పాన్స్ ఇస్తారనే ఆశిస్తున్నాం.
- ప్రస్తుతం కొన్ని కథలు విన్నా, అయితే ఏదీ ఇంకా ఫైనలైజ్ చేయలేదు. "28°C" సినిమా రిలీజ్ తర్వాత మా సంస్థ నుంచి కొత్త మూవీని అనౌన్స్ చేస్తాం.

- **హీరోగా నవీన్ చంద్ర మాకు బాగా కోపరేట్ చేశాడు. సినిమాను మాతో పాటు ఆయన బాగా నమ్మాడు. షూటింగ్ టైమ్ లోనే కాదు ఇప్పుడు ప్రమోషన్స్ లో కూడా సపోర్ట్ చేస్తున్నాడు. ఆయన క్యారెక్టర్ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది. అలాగే హీరోయిన్ షాలినీ కూడా బాగా పర్ ఫార్మ్ చేసింది. "28°C" టెంపరేచర్ లో హీరోయిన్ ఉండాల్సిన హెల్త్ కండీషన్ ఏర్పడుతుంది. ఆ టెంపరేచర్ దాటితో ఆమెకు ప్రాణాపాయం. అలాంటి పరిస్థితిని ఈ జంట ఎలా ఎదుర్కొన్నారు అనేది ఆసక్తికరంగా ఉంటుంది. ఒకే జానర్ లో ఈ మూవీ సాగదు. డిఫరెంట్ జానర్స్ లో వెళ్తూ ఒక ఇంటెన్స్ లవ్ స్టోరీగా ఆకట్టుకుంటుంది. డైరెక్టర్ అనిల్ విశ్వనాథ్ ఆద్యంతం ప్రేక్షకుల్ని థ్రిల్ చేసేలా మూవీ రూపొందించాడు.**




# సుహాస్ హీరోగా విజనరీ స్టూడియోస్ ప్రొడక్షన్ నంబర్ 2 అనౌన్స్‌మెంట్



కలర్ ఫోటోతో అందరినీ ఆకట్టుకొని 'రైటర్ పద్మభూషణ్'తో బిగ్ సక్సెస్‌ని సాధించిన సుహాస్ మరో కంటెంట్ రిచ్ సినిమాకి సైన్ చేశారు. త్రిశూల్ విజనరీ స్టూడియోస్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నంబర్ 2గాబి నరేంద్రరెడ్డి నిర్మించనున్న ఈ న్యూ వెంచర్‌కు గోపి ఆచార దర్శకత్వం వహిస్తున్నారు. 'రైటర్ పద్మభూషణ్'తో ప్రశంసలు అందుకున్న షణ్ముక ప్రశాంత్ ఈ చిత్రానికి కథను అందిస్తున్నారు. ఈ చిత్రం అవుట్ అండ్ అవుట్ ఫన్ రైడ్‌గా ఉండబోతోంది. అద్భుతమైన కామెడీ టైమింగ్‌కు పేరుపొందిన సుహాస్ ఈ చిత్రంలో హిలేరియస్ పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు మూడు నెలల్లో ముగుస్తాయని, జూలైలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని మేకర్స్ తెలిపారు. నటీనటులు, సిబ్బందికి సంబంధించిన మరిన్ని అనౌన్స్‌మెంట్ త్వరలో రానున్నాయి.

**తారాగణం:** సుహాస్, **సాంకేతిక సిబ్బంది: బ్యానర్:** త్రిశూల్ విజనరీ స్టూడియోస్, **నిర్మాత:** బి నరేంద్ర రెడ్డి, **దర్శకత్వం:** గోపీ ఆచార, **కథ:** షణ్ముక ప్రశాంత్, **పీఆర్వో:** వంశీ-శేఖర్

# 28°c మూవీ ప్రేక్షకుల ఆదరణ పొందుతుంది



**తెలుగుతో పాటు తమిళంలో పలు హిట్ మూవీస్, వెబ్ సిరీస్‌లు చేస్తూ ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు హీరో నవీన్ చంద్ర. ఆయన హీరోగా నటించిన కొత్త సినిమా "28°C'. ఈ చిత్రాన్ని ఎమోషనల్ థ్రిల్లర్ లవ్ స్టోరీతో రూపొందించారు "పొలిమేర" ఫేమ్ డైరెక్టర్ డా. అనిల్ విశ్వనాథ్. "28°C' చిత్రాన్ని వీరాంజనేయ ప్రొడక్షన్స్ బ్యానర్ పై యంగ్ ప్రొడ్యూసర్ సాయి అభిషేక్ నిర్మిస్తున్నారు. నవీన్ చంద్ర సరసన షాలినీ వడ్నికట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ నెల 4వ తేదీన గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో "28°C' మూవీలో నటించిన ఎక్స్‌పీరియన్స్ తెలిపారు హీరో నవీన్ చంద్ర.**

ఆరేళ్ల కిందట ఈ మూవీ జర్నీ బిగిన్ అయ్యింది. ఒకరోజు రెస్టారెంట్‌లో ఉండగా డా.అనిల్ విశ్వనాథ్ కలిసి తన దగ్గర స్టోరీ ఉందని చెప్పారు. రెండ్రోజుల తర్వాత కథ విన్నాను. చాలా యూనిక్‌గా అనిపించింది. 28 డిగ్రీల టెంపరేచర్‌లో తన జీవిత భాగస్వామిని కాపాడుకునే వ్యక్తి కథ ఇది. ఈ క్రమంలో ఆ జంట చేసిన ఎమోషనల్ జర్నీ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో ఆసక్తికరంగా సాగుతుంది. వినగానే ఈ కథ కొత్తగా ఉందని అనిపించింది. అప్పటికి నాపై అందాల రాక్షసి మూవీ ఎఫెక్ట్ చాలా ఉండేది. ఆ మూవీ తర్వాత కొన్ని వేరే జానర్ మూవీస్ చేసినా లవ్ స్టోరీ మూవీస్‌లో ఎక్కువ ఆఫర్స్ వచ్చేవి. "28°C" సినిమాను బిగిన్ చేశాం. ఆ మూవీలో నేను తప్ప మిగతా అంతా కొత్త వాళ్లే. ఫస్ట్ డే షూటింగ్ తర్వాత డైరెక్టర్ అనిల్ మూవీని బాగా తెరకెక్కించగలడనే నమ్మకం ఏర్పడింది.

"28°C" సినిమా రెండు ప్రాంతాల్లో జరుగుతుంది. ఒకటి వైజాగ్, రెండోది జార్జియా. ఫస్ట్ అమెరికా అనుకున్నాం కానీ ఆ టైమ్‌లో విదేశీ ఆర్టిస్టులకు ఎంట్రీ కష్టంగా ఉండేది. జార్జియా వెళ్లినప్పుడు కూడా రెండుసార్లు రిజెక్ట్ అయి వెనక్కి వచ్చాం. ఆ తర్వాత లోకల్‌గా ఈ వార్త బాగా ప్రచారం కావడంతో మళ్లీ చిత్రీకరణకు పర్మిషన్ ఇచ్చారు.

మన కుటుంబ సభ్యుల్లో ఎవరికైనా సమస్య ఉంటే మనం ఎంతో జాగ్రత్తగా చూసుకుంటాం. అప్పుడు కష్టం కూడా ఇష్టంగా మారుతుంది. మెడికల్ కాలేజ్ స్టూడెంట్స్ అయిన కార్తీక్, అంజలి ప్రేమించుకుని పెళ్లి చేసుకుంటారు. వాళ్లిద్దరు డాక్టర్స్‌గా సెటిల్ అవుతారు. అయితే అంజలికి అనారోగ్య సమస్య వల్ల ఆమెను 28 డిగ్రీ టెంపరేచర్ లోనే చూసుకోవాలి. ఇలా నిజంగా ఎవరికీ జరగదు. పుస్తకాల్లో ఉన్న ఒక థియరీని తీసుకుని దాన్ని సినిమాటిక్ గా మలిచారు మా డైరెక్టర్. డాక్టర్ కాబట్టి అనిల్ విశ్వనాథ్ సినిమాలో మెడికల్ టర్మ్ప్ చాలా డీటెయిల్డ్‌గా రాశారు.

ఏ హీరోకైనా సక్సెస్, ఒక మార్కెట్ ఉండాలి. లేకుంటా ఆయన సినిమాల రిలీజ్ లకు ఇబ్బందులు తప్పవు.


MYTHRI MOVIE MAKERS
people MEDIA FACTORY
ZEE STUDIOS
#1
MOST ANTICIPATED INDIAN MOVIE ON
IMDb
JAAT
A GOPICHANDH MALINENI FILM
NAVEEN YERNENI RAVI SHANKAR.Y T.G VISHWA PRASAD
UMESH KUMAR BANSAL
A THAMAN S MUSICAL
JAYA PRAKASH RAO DOTE
RELEASING WORLDWIDE
APRIL
10
NETFLIX
ZEE CINEMA
ZEE MUSIC CO.



**ఇంత పెద్ద కాస్టింగ్, ఇంత పెద్ద స్పాన్ ఉన్న కూడా కేవలం 110 రోజుల్లోనే షూటింగ్‌ను ఎలా ఫినిష్ చేయగలిగారు ?**

**సింగీతం :** 'మాయాబజార్' వంటి డబుల్ వెర్షన్ సినిమాను అంతకంటే తక్కువ రోజుల్లోనే కంప్లీట్ చేశారు. పక్కా ప్లానింగ్ అనేది చాలా ముఖ్యం. ఇప్పటి సినిమాలకు ఇన్నిన్ని రోజులు పడుతోందంటే సరైన ప్లానింగ్ లేకపోవడమే కారణమని నేను భావిస్తాను. హాలీవుడ్ లో కూడా పెద్ద పెద్ద పిక్చర్స్ కోసం రెండు మూడేళ్లు స్టోరీ బోర్డింగ్‌కు, ప్లానింగ్‌కు తీసుకుంటారు. ఒక్కసారి షూటింగ్ స్టార్ట్ చేశారంటే టకాటకా ఫినిష్ చేస్తారు. హాలీవుడ్‌లో పెద్దపెద్ద సినిమాలను 8 వారాల్లోనే పూర్తి చేసిన సందర్భాలు ఉన్నాయి. ప్లానింగ్ అనేది కరెక్ట్‌గా చేస్తే నిర్ణీతమైన రోజుల్లోనే షూటింగ్ కంప్లీట్ అవుతుందన్నది నా నమ్మకం.

**శ్రీకృష్ణదేవరాయలు ఎపిసోడ్ అనుకున్నప్పుడు బాలకృష్ణ గారినే అనుకున్నారా? లేక మరెవరితోనైనా గెస్ట్ పాత్రను చేయించాలనుకున్నారా?**

**సింగీతం :** శ్రీకృష్ణదేవరాయలు పాత్రకు ఫస్ట్ ఛాయిస్ బాలకృష్ణ గారే. మరెవ్వరిని మేము అనుకోలేదు. ఇప్పటికీ ఆ పాత్రలో బాలకృష్ణ గారిని తప్ప మరొకరిని ఊహించలేను.

**టైటిల్ విషయంలో చాలా డిస్కషన్స్ పరిశీలించారని అంటుంటారు. అందులో నిజమెంత సార్..?**

**సింగీతం :** లేదు.. లేదు.. నేను ముందు నుంచి 'ఆదిత్య' అని అనుకున్నాను. కృష్ణప్రసాద్ గారు ఏమన్నా అనుకుని ఉండొచ్చేమో. కానీ టైమ్ మెషిన్ అనేది లైట్ స్పీడ్‌కు సంబంధించింది. లైట్ అనగానే సూర్యుడు.. అందుకని ఆదిత్య. ఇక 369 అనేటువంటిది తర్వాత యాడ్ చేసింది. ఒక టైమ్ మెషిన్‌కు పేరు పెట్టాలి.

# ఆదిత్య 369 సినిమా దైవనిర్ణయం

## దర్శకులు సింగీతం శ్రీనివాసరావు

**ఒక్కో దర్శకునికి ఒక్కో శైలి ఉంటుంది. కానీ, ఏ శైలిలో అయినా, ఏ తరహా అయినా, ఎటువంటి ట్రెండ్ అయినా తనకంటూ ఒక ప్రత్యేకతను చూపిస్తూ సినిమాలు సృష్టించిన ఆల్ రౌండర్ దర్శకులు సింగీతం శ్రీనివాసరావు. ఆయనకు తెలుగులో ఎంత పేరుందో, తమిళ, కన్నడ భాషల్లో అంత పేరు ఉంది. ఒక్క మాట లో చెప్పాలంటే, ఆయన వన్నీ పాన్ ఇండియా కాన్సెప్ట్ లే! ఆయన తెరకెక్కించిన దృశ్యకావ్యాల్లో నందమూరి బాలకృష్ణతో శ్రీదేవి మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించిన 'ఆదిత్య 369' ముందువరుసలో నిలుస్తుంది. 34 సంవత్సరాల తర్వాత సరికొత్తగా ముస్తాబై ఈతరం ప్రేక్షకుల్ని సైతం మంత్రముగ్ధుల్ని చేసేందుకు "ఆదిత్య 369" ఏప్రిల్ 4న వస్తున్న సందర్భంగా.. ఆ చిత్ర విశేషాల్ని ఎంతో ఇష్టంగా నెమరువేసుకున్నారు 93 ఏళ్ళ నవ యువ దర్శకులు సింగీతం శ్రీనివాసరావు.**



**34 ఏళ్ల క్రితం విడుదలైన ఆదిత్య 369 - సినిమా మళ్లీ ఇప్పుడు రీ రిలీజ్ కావడం, ఇప్పుడున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమైనటువంటి 4కె డిజిటలైజేషన్, 5.1 సౌండ్ మిక్స్‌తో వస్తుండటం ఎలా అనిపిస్తుంది సార్..?**

**సింగీతం:** ఇది చాలా చాలా వండర్‌ఫుల్ ఎక్స్పీరియన్స్. ఎందుకంటే అప్పుడెప్పుడో మేము ఆదిత్య 369 సినిమాను ఒక టైప్ ఆఫ్ టెక్నికల్ యాక్సిలెరెన్స్‌లో చేశాము. ఇంత టెక్నికల్ అడ్వాన్స్మెంట్ ఉంటుందని అప్పుడు మాకు తెలియదు. ఇంత టెక్నాలజీ వచ్చిన తర్వాత.. అరెరే ఈ సినిమాని ఇప్పుడు సినిమాను తీసుంటే బాగుండే అనిపించిన క్షణాలు ఉన్నాయి. నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్‌గారు సినిమాను కంప్లీట్‌గా అప్‌గ్రేడ్ చేసి, కాంటెంపరరీ టెక్నాలజీకి ఈక్వెల్‌గా చేసి రీ రిలీజ్ చేస్తానంటే.. ఆసక్తి ఉన్న ప్రేక్షకులకే కాదు నాలాంటి వాళ్లకి కూడా చూడాలనిపిస్తుంది. నిజంగా ఇది ఒక థ్రిల్లింగ్ ఎక్స్పీరియన్స్..

**స్క్రిప్ట్ వర్క్ కంప్లీట్ చేయడానికి ఎంత సమయం పట్టింది ?**

**సింగీతం:** బేసిక్ లైన్ అనుకున్న తర్వాత నేను, జంధ్యాల రెండు వారాల పాటు కూర్చుని డిస్కస్ చేశాం. కృష్ణ ప్రసాద్ గారు, బాలసుబ్రహ్మణ్యం గారు కూడా ఇన్వాల్వ్ అయ్యారు. మా ఇంట్లో, పామ్‌గ్రోవ్ హోటల్‌లో సిట్టింగ్స్ జరిగాయి. 15 రోజులపాటు సీన్‌వైజ్‌లే అవుట్ వేశాము. ఆ వెంటనే నెలన్నర రోజుల్లో జంధ్యాలగారు డైలాగ్స్ రాసేశారు.

**మ్యూజిక్ డైరెక్టర్, ఆర్ట్ డైరెక్టర్, కెమెరామెన్ ఇలా టెక్నీషియన్లను చాలా గొప్ప గొప్ప వాళ్లను తీసుకున్నారు.. దీనిపై మీరేమంటారు..?**

**సింగీతం:** మ్యూజిక్ డైరెక్టర్‌గా ముందు నుంచి ఇళయరాజాగారినే అనుకున్నాము. ఆయన వద్దకు వెళ్లడం, చెప్పడం.. ఇళయరాజాగారు కూడా సంతోషంగా ఒప్పుకోవడం, కథలో ఇన్వాల్వ్ కావడం జరిగింది. కెమెరామెన్ విషయంలో మాత్రం దైవ నిర్ణయం. ఎందుకంటే మొట్టమొదట పి.సి.శ్రీరామ్‌గారిని అనుకున్నాము. ఫస్ట్ షెడ్యూల్‌కు ఆయనే పనిచేశారు. అయితే సడన్‌గా ఆయన జబ్బుపడ్డారు. దాంతో సినిమాకు వర్క్ కంటిన్యూ చేయలేకపోయారు. మళ్లీ షూటింగ్‌కు పిలుస్తామేమో అన్న భయంతో ఆయన్ను చూసేందుకు కూడా మమ్మల్ని శ్రీరామ్‌గారి మదర్ అనుమతించలేదు. శ్రీరామ్‌గారు చెప్పేశారు నేను చేయలేను.. వేరేవాళ్లను చూసుకో మని. అక్కడ నుంచి రెండు మాసాల పాటు రాయలవారి ఎపిసోడ్ చేయాలని ప్లాన్ చేశాము. సరిగ్గా అదే సమయంలో వి.ఎస్.ఆర్.స్వామిగారు ఆ డేట్స్‌లో ఖాళీ అయ్యారు. ఆయన వద్దకు వెళ్లగా.. వెంటనే ఒప్పుకున్నారు. వి.ఎస్.ఆర్.స్వామి కాల్షీట్స్ అయిపోగానే.. భవిష్యత్తు ఎపిసోడ్ మొత్తాన్ని కబీర్‌లాల్ ఛాయాగ్రహణం చేశారు. నిజంగా ముగ్గురు కెమెరామెన్లు పని చేయడం దైవ నిర్ణయం.

**ఆర్ట్ డైరెక్టర్ పేకేటి రంగాగారు ఆ టైమ్ మెషిన్‌ను ఎలా డిజైన్ చేశారు..?**

**సింగీతం:** రాయులవారి సెట్ మొత్తాన్ని పేకేటి రంగాగారే డిజైన్ చేశారు. టైం మెషిన్ డిజైన్ చేయడానికి మొదట మేము స్కెచెస్ వేసుకున్నాము. టైం మెషిన్ రియల్‌గా ఉండాలని నేను అనుకున్నాను. స్కెచెస్ మీద డిస్కషన్స్ అనంతరం పేకేటి రంగా చిన్న సైజులో టైం మెషిన్ మోడల్ చేశాడు. అది ఓకే అనుకున్నాక.. సెట్‌లో పెద్దగా టైం మెషిన్‌ను తయారు చేశాడు. లోపలికి వెళ్ళేటట్టుగా స్టెప్స్, ఛైర్స్, గ్లాస్ ఇవన్నీ పెట్టాడు. మెషిన్ తిరగడానికి మోటర్, స్మోక్ రావడానికి గ్యాస్ వంటివి ఏర్పాటు చేశాడు. అందుకే అది స్క్రీన్ పై చాలా రియల్ గా ఉంటుంది.

**ఆర్టిస్ట్‌ల సెలక్షన్ విషయంలో చాలా కేర్ తీసుకున్నారు.. దీనిపై ఏమంటారు?**

**సింగీతం:** బాలకృష్ణగారిని ముందు అనుకున్నాం. ఆ తర్వాత కృష్ణప్రసాద్ గారే ఆర్టిస్ట్‌ల సెలక్షన్ బాధ్యత తీసుకున్నారు. హీరోయిన్‌గా విజయశాంతి ఉంటే బాగుంటుందని కృష్ణప్రసాద్‌గారు, బాలకృష్ణగారు భావించారు. ఆమెకూడా చాలా ఎక్సైట్ అయింది. కానీ ఆమె కాల్షీట్లు సెట్ అవ్వలేదు. ఈ పర్టికులర్ సబ్జెక్టుకు ఆర్టిస్ట్‌ల టైం అనేది మోర్ ఇంపార్టెంట్. కావాల్సినప్పుడు ఆర్టిస్టులు అందుబాటులో ఉండటం ఎంతో అవసరం. మోహిని అనే అమ్మాయి ఎలా వచ్చిందంటే.. మైఖేల్ మదన కామరాజన్ సినిమాకు వర్క్ చేస్తున్న సమయంలో ఒకరోజు దర్శకరచయిత పంజు అరుణాచలంగారితో మాట్లాడుతున్నాను. ఆయనకు హార్స్ రేసులపై మక్కువ ఎక్కువ. ఎప్పుడూ హార్స్ రేసులకు సంబంధించి పుస్తకాలు పట్టుకుని ఉండేవారు. మేమిద్దరం మాట్లాడుకుంటూ ఉండగా.. ఆయన చెప్పారు. తమ హార్స్ క్లబ్‌లో సెక్రటరీ కూతురు ఉంది.. చూడచక్కగా ఉంటుందంటూ మోహినిని పరిచయం చేశారు. అప్పటికే తమిళంలో ఆమె రెండు సినిమాలు చేసి ఉంది. దాంతో ఆమెను ఆడిషన్ చేశాము. యాక్టింగ్, డ్యాన్స్ చక్కగా చేస్తుంది.. పైగా అడిగినన్ని కాల్షీట్స్ ఇచ్చేందుకు కూడా ఎటువంటి అభ్యంతరం చెప్పలేదు. కెమెరామన్ పీసీ శ్రీరామ్ కూడా మోహినిని రికమండ్ చేశారు. అలాగే టినూ ఆనంద్‌గారితో నాకు ముందు నుంచి పరిచయం ఉంది. ప్రొఫెసర్ పాత్రకు బాగా నప్పుతారని ఆయన్ను తీసుకున్నాము. ఇక రెగ్యులర్ సినిమాల్లో మాదిరి భయపెట్టే విలన్ కాకుండా పిల్లలకు కూడా ఎంటర్టైనింగ్‌గా అనిపించే విలన్ కావాలని అమ్రీష్‌పురిని ఎంచుకున్నాము. ఆయన క్యారెక్టర్‌ను కూడా కొంచెం ఫన్నీగా డిజైన్ చేశాము.

**ఎవరైనా హిందీలో కానీ, తమిళంలో కానీ రీమేక్ చేయమని అడిగారా?**

**సింగీతం :** రీమేక్ ప్రపోజల్స్ ఏమీ రాలేదు. కానీ, ఆదిత్య 369 సినిమా చేస్తున్న సమయంలోనే ఇటువంటి కాన్సెప్ట్‌తో హిందీలోనూ ఒక సినిమాను ప్లాన్ చేస్తున్నారు. అయితే రషెస్ చూడటానికి ఇక్కడకు వచ్చిన అమ్రీష్‌పురి.. వెళ్లి వాళ్లకు చెప్పాడు. 'ఆల్రెడీ టైం మెషిన్ కాన్సెప్ట్‌తో తెలుగులో ఆదిత్య 369 సినిమా చేస్తున్నారు. అది ఇక్కడ డబ్ అయ్యిందంటే మీ సినిమాను ఎవరూ చూడరు అంటూ అమ్రీష్‌పురి అడ్వైజ్ చేయడం జరిగింది.

**'ఆదిత్య 369' సినిమాకు సీక్వెల్ రావాలనిఅభిమానులు, తెలుగు సినీ ప్రేక్షకులు ఎప్పటినుంచో కోరుకుంటున్నారు. దీనిపై మీరేం చెబుతారు..?**

**సింగీతం:** సీక్వెల్ స్టోరీ బాలకృష్ణగారికి చెప్పాను. స్క్రిప్ట్‌ను సైతం రెడీ చేశాము. బాలకృష్ణగారు వాళ్ల అబ్బాయిని ఇంట్రడ్యూస్ చేయాలని అనుకున్నారు. అయితే కుదరల్లేదు. కానీ బాలకృష్ణగారు మాత్రం ఎప్పటికైనా చేయాలని అంటుంటారు.

**ఇప్పుడు మీరు టైమ్ మెషిన్ ఎక్కితే ఏ కాలానికి వెళ్లాలనుకుంటారు?**

**సింగీతం :** (నవ్వులు) ఇప్పుడు నాకు 93 ఏళ్లు. నేను జీవితంలో నేర్చుకుంది ఏంటంటే.. మొన్నటికన్నా నిన్న గొప్పది. నిన్నటి కన్నా ఇవాళ గొప్పది. పాత కాలం ఎంత బాగుండేదో అని అందరూ అంటుంటారు. కానీ నాటి మ్యూజిక్‌ను ఇప్పుడు వినమంటే వినరు. అది బాగా లేదనే కదా అందరం ముందుకు వెళ్తున్నాం. నాకేంటంటే.. నిన్న, మొన్న కన్నా ఇవాళ ఇప్పుడు మీతో మాట్లాడటం చాలా ఆనందంగా ఉంది.


ASHOKA CREATIONS
NANDAMURI TARAKA RAMARAO ARTS
APRIL 18TH
GRAND RELEASE
MUPPA VENKAIAH CHOWDARY
PRESENTS
అర్జున్ S/O వైజయంతి
ASHOK VARDHAN MUPPA - SUNIL BALUSU
PRADDEEP CHILUKURI
B AJANEESH LOKNATH RAM PRASAD TAMMI RAJU BRAHMA KADALI
SRIKANTH VISSA PETER HEIN RAVI VARMA RAMA KRISHNA RAGHURAM SHEKAR VJ VIJAY BINNI
ANIL PADURI CHALASANI RAMARAO VAMSI KAKA VAMSI SHEKAR
ADITYA MUSIC
PADMASRI ADS




**RNI No.APTEL / 2001/4894,** Chitranjali Telugu Film Weekly, Edited - Printed & Published by Aedula Jayapraksh, # 3, Filmnagar Co-operative Housing Society Complex, Film Nagar, **Hyd-500096.**